




# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 257, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, ఆదివారం - 27 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మరోసారి రెచ్చిపోయిన ఏనుగులు..
## రైతును వేటాడి వెంటాడి చంపిన గజరాజులు



అమరావతి : పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల గుంపు మరోసారి భీభత్సం సృష్టించింది. పార్వతీపురం రూరల్ మండలం పెద్ద బొండపల్లిలో పట్టపగలే ఏనుగులు గుంపు పొలంలో పనిచేస్తున్న రైతుల పై దాడికి తెగబడింది. ఏనుగుల గుంపును గమనించిన రైతులు భయాందోళనలతో పరుగులు తీశారు. మిగతా 2లో..

## ప్రారంభమైన పత్తి కొనుగోలు..
## క్వింటాకు ఎంత ధర నిర్ణయించారంటే...

హైదరాబాద్ : పత్తి కొనుగోళ్లపై తెలంగాణలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్ పత్తి కొనుగోలు మార్కెట్‌లో 24 గంటల తర్వాత ఎట్టకేలకు కాటన్ కొనుగోలు ప్రారంభమైంది. క్వింటాల్‌కు 6వేల 840 రూపాయల ధర నిర్ణయించి.. వ్యాపారులు పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. తొలి రోజు పత్తి అమ్మకాల్లో ప్రతిష్టంభనతో సోమవారం నుండి నిరవధికంగా పత్తి కొనుగోళ్లు చేపడుతామన్నారు అధికారులు. పత్తి రైతులకు పలు సూచనలు చేశారు.



# అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే..




- స్పేస్ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్లు కేటాయించిన మోదీ ప్రభుత్వం
- జూలైలో తొలుత వీసీ (మూలధనం) ఫండ్ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం గురువారం (అక్టోబర్ 24) ఆమోదం తెలిపింది
- ప్రపంచంలోని మొదటి ఐదు అంతరిక్షయాన దేశాలలో భారతదేశం ఒకటి.
- భారత్ చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు దాదాపు అన్నీ సక్సెస్ అయ్యాయి

/కానీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో కేవలం 2 శాతం వాటాను కలిగి ఉంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దానిని మార్చేందుకు సిద్ధమవుతోంది.. దానికి ఉదహారణ అంతరిక్షరంగానికి భారీగా నిధులు కేటాయించడం.. 2019-20 నుంచి ప్రభుత్వం మరిన్ని ప్రైవేట్ కార్యకలాపాల కోసం తలుపులు తెరవడం, పెట్టుబడుల నిబంధనలను సరళీకరించడం.. అంతరిక్ష విధానం-నియమాలు మార్గదర్శకాలతో ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశ్రమ వృద్ధి వేగం పుంజుకుంది.

న్యూఢిల్లీ : అంతరిక్ష రంగంలో భారత విజయ పతాకను ఎగురవేస్తోంది.. ఇప్పటిదాకా భారత్ చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు దాదాపు అన్నీ సక్సెస్ అయ్యాయి. అక్కడ.. ఇక్కడ అని.. ఎక్కడైనా భారత జెండా రెపరెపలాడాల్సిందే.. మిగతా 2లో..

### విద్యార్థులూ బీకేర్‌ఫుల్..
### ఉన్నత విద్య కోసం అక్కడకు వెళ్తున్నారా..? తిప్పలు తప్పవట జాగ్రత్త..



న్యూఢిల్లీ : కెనడాలో భారతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో కెనడా వెళ్లాలనుకునే విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల న్నారు. కెనడాలోని పలు చీకటి కోణాలను వెల్లడించిన ఆయన.. అక్కడి చదువులతో భారతీయ విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశాలు మిగతా 2లో..

### అడుగడుగునా 'వి' సెంటిమెంట్..
### నటుడు విజయ్ విజయ రహస్యం అదేనా?



న్యూఢిల్లీ : తమిళనాట మరో రాజకీయ పార్టీ చిరుగిస్తోంది. ఇప్పటికే పార్టీ పేరు, జెండా ప్రకటించిన నటుడు విజయ్.. మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తమిళనాడులోని విల్లుపురం వేదికగా మహానాడు జరుగుతుండగా లక్షల్లో అభిమానులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహణ 'వి' సెంటిమెంట్‌తో జరుపుతున్నారు. తమిళనాట రాజకీయాలను మిగతా 2లో..

### వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ



- ఎన్నికల్లో పోటీ నాకు కొత్త కావొచ్చు... పోరాటం మాత్రం కాదన్న ప్రియాంక
- ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్న ప్రియాంక గాంధీ
- ఆ కష్టాల తర్వాత మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని వ్యాఖ్య
- వయనాడ్ ఓటర్లు తనకు మార్గదర్శకంగా నిలుస్తారని ప్రియాంక ఆశాభావం

న్యూఢిల్లీ : వయనాడ్ లోక్ సభ నియోజ కవర్గం ప్రజలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ

### గుస్సాడీ కళాకారుడు కనకరాజు కన్నుమూత.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి సంతాపం



న్యూఢిల్లీ : ప్రముఖ గుస్సాడీ నృత్యకళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు 94 ఏళ్ల వయసులో కన్నుమూశారు. గుస్సాడీ నృత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఆయన మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తుది శ్వాస విడిచారు. గిరిజన సంప్రదాయ కళారూపాన్ని కాపాడినందుకు ఆయనకు ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ గుస్సాడీ కళాకారుడు కనకరాజు కన్నుమూశారు.. వయోభారం, దీర్ఘకాలికి అనారోగ్య సమస్యలతో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న గుస్సాడీ కళాకారుడు కనకరాజు శుక్రవారం (అక్టోబర్ 25) సాయంత్రం కన్నుమూశారు. మిగతా 2లో..

# అబ్బో... రేవంత్ దూకుడు
# ఆపేలాగా కనిపించట్లే

- పార్టీ పరంగా బీజేపీని - ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ ఓ రేంజ్‌లో టార్గెట్
- బడేభాయ్ పేరుతో పిలిచి ప్రధానికి దగ్గర కావాలనే బిజీలో రేవంత్ ఉన్నారు
- గుజరాత్ ఉదంతాన్ని బీజేపీ నేతలు ఎందుకు మర్చిపోయారని రేవంత్
- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష చూపిస్తుందని విమర్శ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేయడంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ సంధించే మొదటి అస్త్రం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ఆలోచనలకు దగ్గరగా ఉన్నారని పేర్కొనడం. బడేభాయ్ పేరుతో పిలిచి ప్రధానికి దగ్గర కావాలనే బిజీలో రేవంత్ ఉన్నారని మిగతా 2లో..

### టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది: సీఎం చంద్రబాబు




- మంగళగిరిలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన చంద్రబాబు
- టీడీపీ రాకముందు తెలుగువారికి సరైన గౌరవం లేదని వ్యాఖ్యలు
- టీడీపీ ఒక పొలిటికల్ యూనివర్సిటీ అని వెల్లడి

### ఘోరంగా ఓడిన టీమిండియా... చరిత్ర సృష్టించిన కివీస్ జట్టు



- రెండో టెస్టులోనూ న్యూజిలాండ్ దే విజయం
- 2-0తో సిరీస్ నెగ్గిన కివీస్
- 359 పరుగుల ఛేదనలో 245 పరుగులకే టీమిండియా ఆలౌట్
- 2012 తర్వాత సొంతగడ్డపై టెస్టు సిరీస్ ఓడిన టీమిండియా

### చంద్రబాబుకు మంద కృష్ణ మాదిగ ప్రశంసలు...
## రేవంత్ రెడ్డిపై విమర్శలు




- పెన్షన్ దారులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శ
- చంద్రబాబు అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచారని వెల్లడి
- 10 నెలలు దాటినా రేవంత్ ప్రభుత్వం పెంచలేదని ఆగ్రహం

అమరావతి : రేవంత్ రెడ్డి కంటే చంద్రబాబు ఎంతో నయమని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. పెన్షన్ దారులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చేయూత పెన్షన్ తీసుకునే వారిని నట్టేట ముంచారని, వారి కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు.

# నాయకుల మార్పు కాదు..
# ముందు వీరి సంగతి చూడాలి జగన్ ..!




- నాయకులు నిలబడతారని పెద్ద ఎత్తున ఆయన ఆశించారు
- అసలు మార్చాల్సిన వారు.. మారాల్సిన వారు వేరే ఉన్నారని సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు.
- ప్రత్యర్థి మీడియానే బలంగా ఉందన్న అభిప్రాయం ఏర్పడడం
- సొంత మీడియా బలహీనతలను ఆయా నాయకులు పసిగట్టారు

అమరావతి : ఏపీలో వైసీపీ పుంజుకునేందుకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఉమ్మడి జిల్లాలను ఆరుగా విభజించి.. నాయకులకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీంతో పార్టీ పుంజుకుంటుందని.. మిగతా 2లో..

## మరోసారి రెచ్చిపోయిన ఏనుగులు.. రైతును వేటాడి వెంటాడి చంపిన గజరాజులు

మొదటి పేజి తరువాయి

అయినా వెనక్కి తగ్గని ఏనుగులు గుంపు రైతులను వెంబడించింది. అయితే ఏనుగుల గుంపు మెరుపు వేగంతో నడుస్తూ దేవాభత్తుల యాకోబు అనే రైతు పై దాడి చేసింది. ఏనుగుల గుంపు నుండి తప్పించుకునేందుకు యాకోబు తీవ్ర ప్రయత్నం చేశాడు. అయినా సరే ఏనుగు యాకోబును పట్టుకొని తన తొండంతో పదేపదే నేలకేసి కొట్టి, తరువాత తొక్కి తీవ్రంగా గాయపరిచింది. అనంతరం పరిస్థితి గమనించిన గ్రామస్తులు పెద్ద పెద్ద శబ్దాలు చేయటంతో ఏనుగులు గుంపు వెనుతిరిగింది. అప్పటికే రైతు యాకోబు తీవ్ర గాయాలు పాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే రైతులు గాయపడిన యాకోబును పార్వతీపురం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అయినా ప్రయోజనం దక్కలేదు. చివరికి తీవ్ర గాయాలతో యాకోబు మృత్యువాత పడ్డాడు. వందలాది ఎకరాల్లో పంటలు ధ్వంసం అయ్యాయి. స్థానిక రైతుల ఆస్తులు పెద్దఎత్తున దెబ్బతున్నాయి. అనేక పశువులు ఏనుగుల దాడిలో మరణించాయి. ఏనుగుల గుంపు ఎటు వైపు నుండి వచ్చి ఎవరిపై దాడి చేస్తుందో తెలియని భయానక వాతావరణం జిల్లాలో నెలకొంది. కుంకీ ఏనుగుల సహాయంతో ఏనుగుల గుంపును తరలించాలని ఇప్పటికే పవన్ కళ్యాణ్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు రైతు యాకోబు మృతి అందరినీ కలచివేసింది. ఇప్పటికైనా త్వరితగతిన ఏనుగుల గుంపును జిల్లా నుండి తరలించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## ప్రారంభమైన పత్తి కొనుగోలు.. క్వింటాకు ఎంత ధర నిర్ణయించారంటే...

మొదటి పేజి తరువాయి

ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై రైతులను నిలువునా ముంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రైతులు. తేమ శాతం 8నుంచి 12 శాతం ఉన్న కాటన్ మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు రోజుల క్రితం లోడ్ చేసిన ట్రాక్టర్లలో తేమ శాతం కనీసం 18శాతం వరకూ మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు. పత్తి కొనుగోళ్లు, రైతులు ఇబ్బందులపై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ స్పందించారు. తెల్ల బంగారం తెల్లబోతుందన్నారు. బోనస్ మాట దేవుడెరుగు..మద్దతు ధరకే దిక్కులేదన్నారు. పత్తి రైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడని.. సీసీఐ కొర్రీలు పెట్టి కొనుగోళ్లు నిలిపివేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతన్న ఆగమైతుంటే ప్రభుత్వం పత్తా లేదు.పత్తి కొనుగోలుపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని విమర్శించారు కేటీఆర్. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధి లేదన్నారు.

ఏపీలోని కర్నూలు మార్కెట్‌కు పోటెత్తిన ఉల్లి

కర్నూలు వ్యయసాయ మార్కెట్‌కు ఉల్లి పంట పోటెత్తింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఉల్లి దిగుబడి గణనీయంగా పెరిగింది. కర్నూలు జిల్లాలో దాదాపు 25 వేల హెక్టార్లలో ఉల్లి సాగు చేశారు రైతులు. ఎక్కువ రోజులు పొలంలో ఉంచితే పంట కుళ్లిపోతుంది. ఆలస్యమైతే ధర పతనమవుతుంది. దీంతో రైతులు వాహనాల్లో ఉల్లిని మార్కెట్‌కు తరలించారు. ఉల్లి లోడ్‌తో ఉన్న వాహనాలు వ్యవసాయ మార్కెట్ నుంచి కొత్త బస్టాండ్ వరకు క్యూలో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. క్వింటాల్ ఉల్లి ధర గరిష్టంగా 4వేల 6వందల 39 రూపాయలు ఉండగా.. మధ్య ధర 3 వేల 888 రూపాయలుగా ఉంది. ఇతర మార్కెట్ లలో కూడా ఇదే ధర పలుకుతుండటంతో రైతులు కర్నూలు లోనే విక్రయిస్తున్నారు.

## విద్యార్థులూ బీకేర్‌ఫుల్.. ఉన్నత విద్య కోసం అక్కడకు వెళ్తున్నారా..? తిప్పలు తప్పవట జాగ్రత్త..

మొదటి పేజి తరువాయి

కూడా లేకుండా పోతున్నాయని చెప్పారు. పైచదువుల కోసం కెనడాకు వెళ్తున్న విదేశీ విద్యార్థుల్లో అత్యధికంగా భారతీయులే ఉన్నారని.. వారి తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మి, బ్యాంకు లోనులు తీసుకొని మరీ పిల్లల భవిష్యత్తు కోసం విదేశాలకు పంపిస్తుంటారన్నారు. కానీ.. ప్రస్తుతం కెనడాలోని దుర్భర పరిస్థితులతో అక్కడికి పిల్లల్ని పంపాలనుకునే తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కెనడాలోని నాసిరకం విద్యా సంస్థల కారణంగా లక్షలు వెచ్చించినా ఉద్యోగాలు రావడం లేదన్నారు సంజయ్‌కుమార్ వర్మ. వారానికి ఒకసారి మాత్రమే క్లాసులు జరిగే కాలేజీలు చాలానే ఉన్నాయని.. అలాంటి కాలేజ్‌లతో చదువులు ముందుకు సాగవని చెప్పారు. ఇంకా చెప్పాలంటే.. వారానికి ఒకసారి మాత్రమే క్లాసులు జరిగితే విద్యార్థులు ఏం నేర్చుకుంటారనేది ఆలోచించాలన్నారు. చదువులు సరిగ్గా లేక ఉద్యోగం లేక నెలవారీ ఇంటి అద్దెలు, ఇతర ఖర్చులు తగ్గించుకునేందుకు భారతీయ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని చెప్పారు. దాంతో.. చదువుల కోసం తెచ్చిన అప్పులు కట్టలేక, తిరిగి ఇండియాకు రాలేక చాలామంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అందుకే పిల్లలను కెనడాకు పంపేముందు తల్లిదండ్రులు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు సంజయ్‌కుమార్ వర్మ. ఇక.. 2022 నుంచి మొన్నటి వరకు కెనడా హైకమిషనర్‌గా కుమార్ వర్మ. ఇక.. 2022 నుంచి మొన్నటి వరకు కెనడా హైకమిషనర్‌పనిచేసిన సంజయ్‌కుమార్.. ఇటీవల భారత్- కెనడా దేశాల మధ్య దౌత్య వివాదం కారణంగా ఈ నెల మొదట్లో ఇండియాకు తిగిర వచ్చేశారు. ఇటీవల భారత్, కెనడా మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో.. విద్యార్థుల సంక్షేమం, చదువుల నాణ్యతపై సంజయ్‌కుమార్ వర్మ వ్యాఖ్యలు కెనడా చదువులపై అనుమానాలకు తావిస్తున్నాయి.

## అడుగడుగునా 'వి' సెంటిమెంట్.. నటుడు విజయ్ విజయ రహస్యం అదేనా?

మొదటి పేజి తరువాయి

సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం..! తాజాగా విజయ్ రాజకీయ అంరంగేట్రం ఇపుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. దేశంలో సినీ పరిశ్రమ నుంచి వచ్చి రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసిన పరిస్థితి దక్షిణ భారత దేశంలోనే ఎక్కువగా చూస్తుంటాం. అందులోనూ తమిళనాడులో కాస్త ఎక్కువ ఈ వాతావరణం మనకు కనబడుతుంది. కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత, విజయ్ కాంత్, కమల్ హాసన్ రాజకీయ పార్టీలను ఏర్పాటు చేశారు. ఇటీవలే తమిళ నటుడు విజయ్ కూడా ఇటీవల రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు స్వయంగా ప్రకటించారు. ఒక అడుగు ముందుకేసి, పార్టీ పేరు, పార్టీ థీమ్ వీడియో కూడా విడుదల చేశారు. విజయ్ విడుదల చేసిన పార్టీ థీమ్ వీడియోలో ఉన్న అంశాలు కూడా తమిళనాడు తీవ్ర చర్చకు దారితీసాయి.విజయ్ రాజకీయ పార్టీ పేరు తమిళగ వెట్రిక్ కలగం కాగా.. పార్టీ జెండాలో జంట ఏనుగులు ఉండేలా రూపొందించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందే విజయ్ తన పార్టీని ప్రకటించినా.. తమ టార్గెట్ 2026 అసెంబ్లీ ఎన్నికలేనని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయబోవడం లేదని అప్పుడే ప్రకటించారు. మరో రెండేళ్లలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి ఇప్పటి నుంచి పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు విజయ్ సన్నాహాలు మొదలుపెట్టారు అందులో భాగంగానే ఆదివారం(అక్టోబర్ 27) పార్టీ మహానాడు పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు నిర్ణయించారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.విళ్లిపురం వేదికగా జరగనున్న మహానాడుకు భారీగా జన సమీకరణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతేకాదు ఇక్కడ జరిగే బహిరంగ సభలో 'వి' సెంటిమెంట్ ప్రతి అంశం లోను కనబడుతుండడం ప్రత్యేకత. ఆ.. వి సెంటిమెంట్ ఏంటంటే. పార్టీ వ్యవస్థాపకుడు నటుడు పేరు విజయ్.. పార్టీ పేరులో ఉన్న వెట్రిక్ అనేది వి తో మొదలవుతుంది. మహానాడు సభ నిర్వహించేది విళ్లిపురం జిల్లా కేంద్రం.. అది కూడా వి అక్షరంతో మొదలవుతుంది. విళ్లిపురం జిల్లాలోని విక్రవాండి ప్రాంతంలో సభ ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఇది కూడా వి అనే అక్షరం తోనే మొదలవుతుంది. విక్రవాండిలో సభ జరిగే ల్యాండ్ మార్క్ వి జంక్షన్ కావడం మరో విశేషం..! ఇన్ని వి అనే అక్షరాల ప్రత్యేకతలు విజయ్ రాజకీయ పార్టీ సభలో ఉండడం ఇప్పుడు ఇది హాట్‌టాపిక్‌గా మారింది.ఇన్ని 'వి' లు సెంటిమెంట్ గా కలిసి మీతో మొదలయ్యే విక్టరీ అందుకోవాలని లక్ష్యంగానే ఈ విధంగా మహానాడును రూపొందించినట్లు విజయ్ అభిమానులు చెబుతున్నారు. సభకు 5 లక్షలకు తక్కువ కాకుండా వచ్చేలా ఏర్పాటులు చేపట్టారు 50 వేల మందికి సీటింగ్ సదుపాయం కూడా కల్పించారు. సభా ప్రాంగణం మొత్తం తమిళ సెంటిమెంట్ తమిళ రాజకీయ ఉద్దండులు, ద్రవిడ వాద పితామహులు అందరి ప్రస్తావన ఉండేలా ఏర్పాట్లు చేపట్టారు. మహానాడు వేదికగా విజయ్ పార్టీ ఏర్పాటుకు కారణాలు పార్టీ సిద్ధాంతాలు అజెండా వచ్చే ఎన్నికల్లో ఎలక్షన్ గా ప్రజల్లోకి వెళ్ళనున్నది ఇప్పటిదాకా రాజకీయ పార్టీల వైపు నుంచి వైఫల్యాలు తాను రాజకీయాల్లోకి వస్తే ఏం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఇలాంటి విషయాలన్నీ ప్రజలకు చెప్పనున్నారు..

## వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ

మొదటి పేజి తరువాయి



బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా "నా ప్రియమైన వయనాడ్ సోదర, సోదరీమణులారా" అంటూ లేఖను పోస్ట్ చేశారు. వయనాడ్ నుంచి ఆమె కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నేను మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండవచ్చు... కానీ ప్రజల తరఫున పోరాటం చేయడం కొత్త కాదు అని అందులో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం తాను, తన సోదరుడు రాహుల్ గాంధీ మండక్కై, చూరాల్‌మల వెళ్లామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్నారు. ఆ కష్టాల నుంచి బయటపడి మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా పోటీ చేయడం నాకు కొత్త కావొచ్చు... కానీ ఎప్పుడూ ప్రజల తరఫున గళం వినిపిస్తూనే ఉన్నాను అని వెల్లడించారు. ఈ కొత్త ప్రయాణంలో తనకు వయనాడ్ ప్రజలు మార్గదర్శకంగా నిలుస్తారని భావిస్తున్నానని ప్రియాంక పేర్కొన్నారు.

# అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే..

మొదటి పేజి తరువాయి

అనేలా ఇండియా మార్క్ చూపిస్తూ అగ్రదేశాల సరసన నిలుస్తోంది.. అంతరిక్ష రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న భారత్ మరెన్నో ప్రయోగాలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దేశంలో స్పేస్ స్టార్టప్‌లకు మద్దతుగా భారత ప్రభుత్వం 119 మిలియన్ (రూ. 1,000 కోట్లు) డాలర్ల వెంచర్ క్యాపిటల్ నిధిని ఆమోదించింది. జూలైలో తొలుత వీసీ (మూలధనం) ఫండ్ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం గురువారం (అక్టోబర్ 24) ఆమోదం తెలిపింది. విసి ఫండ్‌ను స్పేస్ రెగ్యులేటర్ %-% ప్రమోటర్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) నిర్వహిస్తుందని మోదీ క్యాబినెట్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలోని మొదటి ఐదు అంతరిక్షయాన దేశాలలో భారతదేశం ఒకటి.. కానీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో కేవలం 2 శాతం వాటాను కలిగి ఉంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దానిని మార్చేందుకు సిద్ధమవుతోంది.. దానికి ఉదహారణ అంతరిక్షరంగానికి భారీగా నిధులు కేటాయించడం.. 2019-20 నుంచి ప్రభుత్వం మరిన్ని ప్రైవేట్ కార్యకలాపాల కోసం తలుపులు తెరవడం, పెట్టుబడుల నిబంధనలను సరళీకరించడం.. అంతరిక్ష విధానం-నియమాలు మార్గదర్శకాలతో ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశ్రమ వృద్ధి వేగం పుంజుకుంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ట్విట్టర్) లో ఒక కీలక పోస్ట్ చేశారు. ఈ ఫండ్ "యువతపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది" అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొనారు. "ఇది అనేక వినూత్న ఆలోచనలకు అవకాశాలను ఇస్తుంది %-% మన అంతరిక్ష కార్యక్రమానికి ఊపందుకుంటుంది" అని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు.

వచ్చే ఐదేళ్లలో 40 స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుంది:

దాదాపు 40 స్పేస్ స్టార్టప్‌లకు మద్దతుగా రానున్న ఐదేళ్లలో రూ.1,000 కోట్ల నిధులను వినియోగించనున్నట్లు కేబినెట్ ఒక ప్రకటనలో తెలిపింది. పెట్టుబడి అవకాశాలు, ఫండ్ అవసరాలను బట్టి సగటు విస్తరణ మొత్తం సంవత్సరానికి రూ. 150-250 కోట్లు ఉంటుందని ప్రకటన పేర్కొంది. ఒక సంవత్సరంలో పంపిణీ చేయబడిన నిధుల విభజన విషయానికొస్తే, స్టార్టప్‌లో రూ.10-60 కోట్లు పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారు. "సంస్థ దశ, దాని వృద్ధి పథం -జాతీయ అంతరిక్ష సామర్థ్యాలపై దాని సంభావ్య ప్రభావంపై ఆధారపడిన పెట్టుబడి సూచిక పరిధి రూ. 10-60 కోట్లుగా ప్రతిపాదించబడింది. సూచనాత్మక ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ రేంజ్: వృద్ధి దశకు రూ. 10-30 కోట్లు, ఆలస్య వృద్ధి దశకు రూ. 30-60 కోట్లు



కావచ్చు" అని ఆమోదం పొందిన తర్వాత క్యాబినెట్ ప్రకటన పేర్కొంది.

ఆర్థిక వృద్ధిపై ప్రభావం..

స్టార్టప్‌లలోకి క్యాపిటల్ ఇన్ఫ్యూషన్ మొత్తం భారతీయ అంతరిక్ష పరిశ్రమలో గుణకార ప్రభావాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఎంచుకున్న స్టార్టప్‌లలో పెట్టుబడి తదుపరి దశ అభివృద్ధికి అదనపు నిధులకు దారి తీస్తుందని భావిస్తున్నారు. ఇది ప్రైవేట్ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపుతుందని భావిస్తున్నారు. ఎంపిక చేసిన స్టార్టప్‌లు తయారీ - సేవలను పెంచడంలో పని చేస్తాయి. కాబట్టి, మొత్తం సరఫరా గొలుసులో అనేక పరోక్ష ఉద్యోగాలు అలాగే పెట్టుబడి అవకాశాలు సృష్టించబడతాయని భావిస్తున్నారు.

భారతదేశ 'ఆత్మనిర్భర్' ఆశయాలను పెంచుతుంది

అంతరిక్షం వంటి క్లిష్టమైన రంగాలలో 'ఆత్మనిర్భర్' (స్వయం-అధారిత)గా ఉండాలనే భారతదేశ ఆశయాన్ని పెంచడానికి కూడా ఈ ఫండ్ ఉపయోగపడుతుంది. ఈ ఫండ్‌ను ఏర్పాటు చేయడం వల్ల భారతదేశంలో నివాసం ఉండే అంతరిక్ష సంస్థలను నిలుపుకోవడంతోపాటు విదేశాల్లో నివాసం ఉండే భారతీయ కంపెనీల ట్రెండ్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని కేబినెట్ ప్రకటనలో పేర్కొంది.

అంతరిక్ష రంగం 5%ఇ% వృద్ధి లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయపడుతుంది

భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సుమారు 8.4 బిలియన్లుగా ఉంది.. మోడీ ప్రభుత్వం వచ్చే దశాబ్దంలో దానిని ఐదు రెట్లు పెంచి %వి%44 బిలియన్లకు చేరుకోవాలని ప్రయత్నిస్తోంది.

విసి ఫండ్ అంతరిక్ష వృద్ధి దిశలో కీలక దశగా భావిస్తున్నారు. భారతదేశంలో అంతరిక్ష రంగం వృద్ధిచెందుతున్న నేపథ్యంలో చాలా కంపెనీలు ఆసక్తిచూపత్నున్నాయి.. సాంప్రదాయ కంపెనీలకు బదులుగా స్టార్టప్‌లు పెరిగే అవకాశం ఉంది.. అంటే భారతదేశ అంతరిక్ష రంగం వృద్ధిలో చాలా వరకు స్టార్టప్‌ల ద్వారానే జరుగుతాయి. అందువల్ల, స్టార్టప్‌లకు మద్దతు భారతదేశం అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వృద్ధికి చాలా దోహదపడుతుంది.

రాయిటర్స్ ప్రకారం, భారతదేశంలో ప్రస్తుతం 250 స్పేస్ స్టార్టప్‌లు ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా, భారతీయ అంతరిక్ష స్టార్టప్‌లు తక్కువ ఖర్చుతో కూడిన సేవలు, తయారీ పరిష్కారాలకు ప్రసిద్ధి చెందాయి. వార్తా సంస్థ ప్రకారం, అధిక-నాణ్యత డేటా విలువైన వనరు అయిన కమ్యూనికేషన్లు, వ్యవసాయం, వస్తువులకు కూడా స్పేస్ స్టార్టప్‌లు సేవలను అందిస్తాయి. భారతీయ అంతరిక్ష పరిశ్రమలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడి 2022లో వి118 మిలియన్ల నుండి 2023లో వి126 మిలియన్లకు, 2021లో సేకరించిన %37.6 మిలియన్ల నుండి 235 శాతం పెరిగిందని ఏజెన్సీ నివేదించింది.

ఉద్యోగ కల్పన.. రీసెర్చ్ డెవలప్మెంట్ పెరుగుతుంది..

విసి ఫండ్ భారతీయ అంతరిక్ష-రంగం మొత్తం సరఫరా గొలుసుకు నిధులు సమకూర్చాలని భావిస్తున్నాము. ఈ ఫండ్ వ్యాపారాలను స్కేల్ చేయడానికి, పరిశోధన - అభివృద్ధి లో పెట్టుబడి పెట్టడానికి, వారి శ్రామిక శక్తిని విస్తరించడానికి సహాయపడుతుందని క్యాబినెట్ ఒక ప్రకటనలో తెలిపింది. "ప్రతి పెట్టుబడి ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డేటా అనాలిసిస్, మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాలలో వందలాది ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది.. అలాగే సరఫరా గొలుసులు, లాజిస్టిక్స్, వృత్తిపరమైన సేవలలో వేల సంఖ్యలో పరోక్ష ఉద్యోగాలను సృష్టించవచ్చు. బలమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం ద్వారా, ఈ ఫండ్ ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని అభివృద్ధి చేస్తుంది. ఆవిష్కరణలను నడిపిస్తుంది. అంతరిక్ష విపణిలో భారతదేశం ప్రపంచ పోటీతత్వాన్ని పెంచుతుంది, "అని క్యాబినెట్ ఒక ప్రకటనలో తెలిపింది.

## గుస్సాడీ కళాకారుడు కనకరాజు కన్నుమూత.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

మొదటి పేజి తరువాయి

శనివారం మధ్యాహ్నం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి స్వగ్రామంలో ఆయన అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. గిరిజనుల సంప్రదాయ గుస్సాడీ నృత్యానికి జీవం పోసిన కనకరాజు మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సీఎం. అధికారిక లాంఛనాలతో ఇవాళ అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్.. గుస్సాడీ నృత్య కళాకారుడు, పద్మశ్రీ గుస్సాడీ కనకరాజు మరణం.. దిగ్భ్రాంతిని కలిగించింది. గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల భారత ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రధాని మోదీ ట్వీట్.. పద్మశ్రీ ప్రదానం..94 ఏళ్ల కనకరాజు.. గిరిజనుల సంప్రదాయ గుస్సాడీ నృత్యానికి జీవం పోసి, భావితరాలకు అందించారు. 55 సంవత్సరాలుగా గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించారు. ఆసక్తి చూపే వారికి శిక్షణ ఇస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ.. నేర్పుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గుస్సాడీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2021 నవంబరు 9న పద్మశ్రీ ప్రకటించింది. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రదానం చేసింది. ప్రాచీన నాట్యకళను పరిరక్షించడంతోపాటు.. నేర్పించడంలో కనకరాజు చేసిన చేతుల మీదుగా ప్రదానం చేసింది. ప్రాచీన నాట్యకళను కృషికి గానూ అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని గుస్సాడీ కళాకారుడు కనకరాజుకు అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయికి చెందిన కనకరాజుకు ఇద్దరు భార్యలు, 12 మంది సంతానం. కనకరాజు మార్లవాయిలోని ఐటీడీఏ ఆశ్రమ స్కూల్?లో డైలీ వేజ్ వర్కర్ గా పని చేస్తూనే గుస్సాడీ డ్యాన్సులు చేసేవారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు.. ఆయన మృతిపట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది: సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేడు మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. టీడీపీ రాకముందు తెలుగు వారికి సరైన గుర్తింపు లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని, అనేకమంది నేతలను తయారుచేసిన పార్టీ అని అభివర్ణించారు. కార్యకర్తల కోసం శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేసి డిగ్రీలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ భావంతో ముందుకు వెళుతూ ప్రతిభకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీ... జాతీయస్థాయిలో టీడీపీ పోషించిన కీలకపాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదు అని వివరించారు. పార్టీ కార్యక్రమాలకు టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామని, ఎవరికి పదవి ఇచ్చినా అన్ని జాగ్రత్తలు తీసుకుని, అన్ని అంశాలు పరిశీలించాకే ఇస్తానని చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ పనైపోయిందని గతంలో మాటలు వినిపించాయని, ఆ మాటలు అన్నవారు ఇప్పుడేమయ్యారు? అని ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లతో మనం పోరాడాల్సి వస్తుందని ఊహించలేదు... గత ఐదేళ్ల కష్టాలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం అని వ్యాఖ్యానించారు. మొన్నటి ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ ఓ చరిత్ర అని చంద్రబాబు చెప్పారు. సోషల్ రీఇంజినీరింగ్ చేశామని, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.

## అబ్బో... రేవంత్ దూకుడు ఆపేలాగా కనిపించట్లే

మొదటి పేజి తరువాయి



బీఆర్ఎస్ ఆరోపిస్తుంటుంది. అయితే, దీనికి సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు క్లారిటీ, కౌంటర్ ఇస్తుంటారు. తాజాగా ఇప్పుడు మరోమారు తనకు కలిగిన భావనను ఆయన నిర్మొహమాటంగానే వెల్లడించారు. ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా బీజేపీని - ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ ఓ రేంజ్‌లో టార్గెట్ చేశారు. తను దూకుడుగా ముందుకు వెళ్తున్న మూసి ప్రాజెక్టు విషయంలో బీజేపీ అడ్డుపడటంపై స్పందిస్తూ, మూసీ పునరుజ్జీవం చేస్తామంటే బీజేపీ నేతలు అడ్డుకుంటుండటం వెనుక లెక్కలు వేరే ఉన్నాయని రేవంత్ పేర్కొన్నారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నాం కాబట్టే తెలంగాణను, హైదరాబాద్‌ను ఫినిష్ చేయాలని బీజేపీ నేతలు కుట్ర పన్నుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకున్న గుజరాత్ ఉదంతాన్ని బీజేపీ నేతలు ఎందుకు మర్చిపోయారని రేవంత్ ప్రశ్నించారు. మూసీ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డు పడుతున్నాయో అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. ఇక ప్రధాని మోడీపై సైతం రేవంత్ రెడ్డి ఘాటుగానే స్పందించారు. దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి రూపాయి పంపిస్తే కేంద్రం తిరిగి రాష్ట్రానికి 40 పైసలు మాత్రమే ఇస్తుందని, దక్షిణా రాష్ట్రాల పన్నులను ఉత్తరాది రాష్ట్రాలకు దోచిపెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఉత్తర, దక్షిణ భారతదేశం అనే విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు. మోడీ సర్కార్ పార్టీలను, ప్రభుత్వాలను విడగొట్టడం తప్పదేశానికి, ప్రజలకు చేసిందేమి లేదని ఆరోపించారు. భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప మోడీ చేసిందేంటీ అంటూ విరుచుకుపడ్డారు. కాగా, ఇటు నార్త్- సౌత్ రాష్ట్రాలతో పోలిక పెట్టడం అటు పార్టీ పరంగా కూడా బీజేపీని ఇరకాటంలో పడేసేలా కామెంట్లు చేయడం చూస్తుంటే... బీజేపీ విషయంలో ఇక తగ్గేది లేదు అన్నట్లుగా ముందుకు పోవాలని రేవంత్ భావించినట్లున్నారని అంచనాట్లుగా లు వెలువడుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఒకింత సంయమనం పాటించాలని వ్యవహరిస్తే, అది తనపై విమర్శలకు అవకాశం ఇస్తున్న నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకొని ఉండవచ్చని అంచనాలు వెలువడుతున్నాయి.

## ఘోరంగా ఓడిన టీమిండియా... చరిత్ర సృష్టించిన కివీస్ జట్టు

న్యూఢిల్లీ : సొంతగడ్డపై పులి అని పేరు తెచ్చుకున్న టీమిండియాకు దారుణ భంగపాటు ఎదురైంది. న్యూజిలాండ్ తో రెండో టెస్టులోనూ రోహిత్ సేనకు ఘోర పరాజయం తప్పలేదు. పుణేలో మూడ్రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టు మ్యాచ్ లో కివీస్ 113 పరుగుల భారీ తేడాతో నెగ్గి... మూడు టెస్టుల సిరీస్ ను 2-0తో చేజిక్కించుకుంది. తద్వారా భారత గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్ విజయాన్ని అందుకుని చరిత్ర సృష్టించింది. ఇక, భారత్ తన సొంతగడ్డపై ఓ టెస్టు సిరీస్ ను కోల్పోవడం 12 ఏళ్ల తర్వాత ఇదే ప్రథమం. 2012-13 సీజన్ లో భారత్ లో పర్యటించిన ఇంగ్లండ్ జట్టు 4 టెస్టుల సిరీస్ ను 2-1తో నెగ్గింది. ఆ తర్వాత ఇన్నాళ్లకు టీమిండియా మళ్లీ ఓడింది. ఇటీవల శ్రీలంకతో టెస్టు సిరీస్ లో 2-0తో చిత్తుగా ఓడిన న్యూజిలాండ్ ఈస్థాయిలో ఆడుతుందని ఎవరూ అనుకోలేదు. శ్రీలంక పర్యటనలో కివీస్ కు కెప్టెన్ గా వ్యవహరించిన టిమ్ సౌథీ పదవి నుంచి తప్పుకోగా... భారత్ లో పర్యటనకు టామ్ లాథమ్ కెప్టెన్ అయ్యాడు. లాథమ్ నాయకత్వంలోని న్యూజిలాండర్లు అన్ని రంగాల్లోనూ భారత్ ను గట్టి దెబ్బకొట్టి సిరీస్ కైవసం చేసుకోవడం విశేషం. తొలి టెస్టు బెంగళూరులో జరగ్గా... న్యూజిలాండ్ పేస్ కు టీమిండియా బ్యాటింగ్ లైనప్ దాసోహం అంది. రెండో టెస్టులో స్పిన్ పిచ్ ఉంటుందని ముందే అంచనా వేయగా... ఇది టీమిండియాకు కలిసొచ్చే అంశమని అందరూ అనుకున్నారు. కానీ, కివీస్ పుణేలో స్పిన్ అస్త్రంతోనే టీమిండియాను కుప్పకూల్చడం గమనార్హం. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్ లో కివీస్ 259 పరుగులు చేయగా... భారత్ 156 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో న్యూజిలాండ్ టీమ్ 255 పరుగులు చేసి, టీమిండియా ముందు 359 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో 245 వద్ద తన పోరాటాన్ని ముగించింది. తొలి ఇన్నింగ్స్ లో 7 వికెట్లతో సత్తా చాటిన కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్... రెండో ఇన్నింగ్స్ లోనూ 6 వికెట్లతో టీమిండియా వెన్నువిరిచాడు. మరో స్పిన్నర్ అజాజ్ పటేల్ కు 2, పార్ట్ టైమ్ స్పిన్నర్ గ్లెన్ ఫిలిప్స్ కు 1 వికెట్ దక్కాయి. ఇక, ఇరు జట్ల మధ్య మూడో టెస్టు నవంబరు 1 నుంచి ముంబయిలో జరగనుంది. సిరీస్ ఫలితం తేలిన నేపథ్యంలో, చివరిదైన ఈ మూడో టెస్టు నామమాత్రంగా మారిపోయింది.

## చంద్రబాబుకు మంద కృష్ణ మాదిగ ప్రశంసలు... రేవంత్ రెడ్డిపై విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినా పెన్షన్ పెంచి ఇవ్వలేదని మండిపడ్డారు. దివ్యాంగులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని తాము చంద్రబాబుకు ఏప్రిల్ నెలలో వినతిపత్రం ఇస్తే, జూన్ నెలలో ఆయన అధికారంలోకి రాగానే అమలు చేశారన్నారు. కండరాల క్షీణత ఉంటే ఏపీలో రూ.15 వేలు ఇస్తున్నారని గుర్తు చేశారు. కానీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటినా పెన్షన్ పెంచలేదన్నారు. పెన్షన్‌ను వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1 నుంచి 16 రోజుల పాటు పెన్షన్ దారుల చైతన్య సభలు నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం ఇవ్వకుంటే నవంబర్ 26న ఛలో హైదరాబాద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల మహాగర్జన నిర్వహిస్తామని, కాంగ్రెస్ తప్ప మిగతా పార్టీలన్నింటిని ఆహ్వానిస్తామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు.

## నాయకుల మార్పు కాదు.. ముందు వీరి సంగతి చూడాలి జగన్ ..!

మొదటి పేజి తరువాయి



పార్టీ నిలబడుతుందని.. నాయకులు నిలబడతారని పెద్ద ఎత్తున ఆయన ఆశించారు. ఇది తప్పుకాదు. కానీ, అసలు మార్చాల్సిన వారు.. మారాల్సిన వారు వేరే ఉన్నారని సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు. "మా మీడియాలో ఏముంది.. నా బొడిద..."- అని ఇటీవల వైసీపీ సీనియర్ నాయకుడు మీడియా ముందే వ్యాఖ్యానించారు. నిత్యం మీడియా ముందే ఉండే ఆయన అంత అసహనం వ్యక్తం చేశాడంటే.. రీజనేంటి ? అనేది ఆలోచన చేయాలి. అదేవిధంగా వారం కిందట సీమకు చెందిన కీలక రెడ్డి నాయకుడు మీడియా తో మాట్లాడేందుకురెడీ అయ్యారు. వైసీపీ నాయకుడు కావడంతో వైసీపీ మీడియా వచ్చేసింది. కానీ, ఆయన మీటింగు ప్రారంభించలేదు. దీనికి కారణం.. ఆయనకు వైసీపీ మీడియా కంటే కూడా.. ప్రత్యర్థి మీడియానే బలంగా ఉందన్న అభిప్రాయం ఏర్పడడం. ఉన్నది వైసీపీలోనే అయినా.. జగన్‌నే ప్రేమిస్తున్నా.. సొంత మీడియా బలహీనతలను ఆయా నాయకులు పసిగట్టారు. అందుకే.. సొంత మీడియాపై వారికి నమ్మకం సన్నగిల్లింది. ఇక, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి.. టీడీపీ అనుకూల మీడియా ఏమీ చేయదని అనుకుంటే పొరపాటే. గత నాలుగు మాసాలుగా జరిగిన ప్రతి విషయం వెనుక.. వైసీపీని ఏకేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైసీపీని నిలబెట్టాల్సిన.. వ్యతిరేక మీడియాకు బలంగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత.. వైసీపీ మీడియాపైనే ఉంది. అది సాక్షి పేపర్ కావొచ్చు.. సాక్షిమీడియా కావొచ్చు. సోషల్ మీడియా కావొచ్చు. కానీ, ఆదిశగా అడుగులు వేస్తున్న వారు కనిపించడం లేదన్నది నాయకలే చెబుతున్న మాట. ఈ నేపథ్యంలో బలమైన గళం వినిపించాలన్నా.. బలమైన కౌంటర్లు పడాలన్నా.. మీడియాను బలోపేతం చేసుకోవాలని.. బలమైన వారిని నియమించడం ద్వారా ప్రత్యర్థులపై శతఘ్నులు పేల్చేలా సిద్ధం కావాలని వైసీపీ నేతలే చెబుతున్నారు. మరి జగన్ ఏం చేస్తారో చూడాలి.

# కాంగ్రెస్ డిసిసి అధ్యక్ష పదవుల కోసం ఆశావాహుల ఎదురుచూపు!!

## పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వాలి!!

### బలమైన నాయకుల కోసం కాంగ్రెస్ వేట!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తర్వాత విడిపోయిన తెలంగాణ రాష్ట్రం 2014 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో ఆ తర్వాత 2019 ఎన్నికలలో వరుసగా రెండుసార్లు తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది మేమంటే మేము కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ పార్టీలు రాష్ట్ర ఏర్పాటు తర్వాత పోటా పోటీగా ప్రజల ముందుకు పోయినప్పటికీ తెలంగాణ ప్రజలు రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో లేకపోవడం వల్ల దశాబ్దా కాలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పార్టీ కోసం ఏ పార్టీలో చేరకుండా పనిచేసిన కార్యకర్తలతో సైతం సెకండ్ క్యాడర్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి పదవులు ఇతర మండల స్థాయి పదవులు వస్తాయని భావించి ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్ట అధ్యక్షు పదవి (డిసిసి) పదవి కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఒకపక్క రైతులు మరోపక్క నిరుద్యోగులు సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్న ప్రజల నుంచి కొంత వ్యతిరేకత ఎదుర్కొంటుంది, అందుకే పార్టీ ఇప్పటికీ కుదట పడలేదు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షునిగా ఇటీవలనే నియామకమైన బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులు భర్తీ చేస్తారని ఊహిస్తున్న



కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొంత ఊరట కలిగిస్తుంది, ఇటీవలనే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలను నాయకులను సోషల్ మీడియా కన్వీనర్లకు పార్టీలో నామినేటెడ్ పదవులతో పాటు గ్రంథాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ, దేవాదాయ కమిటీ, ఇందిరమ్మ కమిటీల లో సముచిత స్థానం కల్పించాలని రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలకు గాను డిసిసి అధ్యక్ష పదవులను భర్తీ చేయవలసి




ఉంది, ఈ పదవులు ఎవరికి వరిస్తాయని ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు, వివిధ జిల్లాలలో ఈ పదవుల కోసం బాగా పోటీ కూడా పెరిగినట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తుంది , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వెంటనే డిసిసి అధ్యక్ష పదవులను భర్తీ చేసి ఆ తర్వాత జిల్లాలలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు, నియోజకవర్గ కమిటీ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షుల కమిటీలు, బ్లాక్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, అనుబంధ సంస్థలైన సంఘాలను కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తుంది, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలంటే కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాల కాలం నుంచి పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇస్తూ బలమైన నాయకులను రంగంలోకి దింపడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు కేవలం కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన సిద్ధాంతాల కోసం పనిచేసిన నాయకులకు మాత్రమే గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం విలువలతో కట్టుబడి పని చేసిన నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని పలువురు భావిస్తున్నారు, గతంలో కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా పార్టీ కోసం పార్టీ జెండా మోసి ఆటుపోటులు జైలు ,కోర్టులు, పోలీస్ స్టేషన్లో కేసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న నాయకులను నామినేట్ పదవులు అప్పజెప్పాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు, గ్రూప్ రాజకీయాలు వర్గ విభేదాలు, ఆధిపత్య పోరు వీడనాడి కాంగ్రెస్ పార్టీలో అందరు కలిసికట్టుగా ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పని చేయాలని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుతున్నారు, కష్టకాలంలో పార్టీని ముందుకు నడిపించిన నాయకులను విస్మరించి ఇటీవల ఇతర పార్టీల నుంచి జెండా పట్టుకుని కాంగ్రెస్ లో జై అంటు స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను దూరం పెట్టాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గం గత అసెంబ్లీ ఎన్నికల్లో 12 నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వెళ్లిపోగా కేవలం రెండు నియోజకవర్గాలు మాత్రమే టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది, ఉమ్మడి జిల్లాలో వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్




కర్నూల్, మహబూబ్నగర్ జిల్లాలలో జిల్లా (డిసిసి) నూతన అధ్యక్షులను నియమించటానికి పార్టీ కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుంది, కొన్నిచోట్ల గతంలో ఉన్న కమిటీలను కొనసాగిస్తూ కొన్ని చోట్ల మాత్రమే కొత్త కమిటీలు వేస్తున్నట్లు తెలుస్తుంది,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు వర్గ విభేదాలు వెంటాడుతున్నాయి, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ సీనియర్ మంత్రి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, వర్సెస్ ఎమ్మెల్యే మేఘ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు వర్గ పోరు, కొనసాగుతుంది, ఇద్దరు ఒకే పార్టీలో ఉంటూ వేరు వేరు పార్టీ కార్యాలయాలు పత్రిక సమావేశాలు పెట్టుకొని కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీలో రాబోయే రోజుల్లో ఏ పదవులు వచ్చినా ఇక్కడ మాత్రం ఇద్దరు నాయకులు మధ్య రాజీ పడే పరిస్థితి కనిపించడం లేదు, వనపర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల నుంచి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు, ఇదే అదునుగా భావించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల వనపర్తి జిల్లా గ్రంథాలయం చైర్మన్ పదవిని మంత్రి నియోజక వర్గమైన కొల్లాపూర్ నియోజక వర్గం లోని పానగల్ మండలం మందాపురం గ్రామానికి చెందిన గోవర్ధన్ సాగర్ కు ఇప్పించి వనపర్తి రాజకీయాలలో జూపల్లి తన ప్రతాపాన్ని నిరూపించుకున్నారు, ఈ చైర్మన్ పదవిపై వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతర్మంధ లో పడ్డారు,రాను రాను ఇదే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం వాటిల్లుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు అంటున్నారు,వనపర్తి జిల్లాలో మొత్తం 15 మండలాలకు గాను వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 8 మండలాలు ఉన్నాయి, మిగతా మండలాలు కొల్లాపూర్ నియోజక వర్గం, దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్నాయి, వనపర్తి లో గతంలో కాంగ్రెస్ పార్టీలో 42 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ఏడు సంవత్సరాలు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా (డిసిసి) అధ్యక్షుని గా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతున్న శంకర్ ప్రసాద్ కాంగ్రెస్ డెలిగేట్ గా కొనసాగుతున్నారు ,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని పార్టీ గుర్తించి నామినేటెడ్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తుంది, పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం నిరంతరం కృషి చేసే మనస్తత్వం కలిగిన నాయకునిగా ఆయనకు వనపర్తి జిల్లాలో పేరు ఉంది,రాష్ట్రంలోని అనేక చోట్ల గతంలో పనిచేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను కేవలం కొంతమందిని మాత్రమే తొలగిస్తూ కొత్తగా డిసిసి అధ్యక్షులుగా నియమించడానికి పార్టీ నిర్ణయించుకున్నట్టు తెలుస్తుంది, పార్టీ కోసం బలమైన నాయకులు పలుకుబడి కలిగి ఆర్థిక స్తోమత కలిగిన నాయకులను డిసిసి అధ్యక్షులుగా నియమించడానికి పార్టీ ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను ఆయా నియోజకవర్గం లోని శాసనసభ్యులకు పూర్తి బాధ్యతలు అప్పజెప్తున్నట్లు తెలుస్తుంది, రాష్ట్రంలో మిగతా నియోజకవర్గాల కంటే వనపర్తి నియోజకవర్గం లో డిసిసి అధ్యక్షునియామకంతో పాటు గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి కమిటీల లో చిన్నారెడ్డి మధ్య ఎమ్మెల్యే మేఘా రెడ్డి మధ్య సయోధ్య కుదురుతుందా లేదా ఎవరి ఆధిపత్యం కొనసాగుతుందో త్వరలో తేలిపోనుంది, ఇప్పటికే నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రజా అభిమాన నాయకునిగా ప్రజల్లోకి వెళ్లి మేఘన అభయ హస్తం పథకం ద్వారా చనిపోయిన కుటుంబాలకు ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్న కుటుంబాలను ఆర్థిక సాయం చేసి ఆదుకుంటూ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నారు, మొత్తం మీద వచ్చే పార్టీ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల విషయము పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీలో తలనొప్పిగా మారే ప్రమాదం ఉంది, ఇద్దరు ఏకమైతే తప్ప నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బతికి బట్ట కట్టగలదని ఆ పార్టీలను కొంతమంది సీనియర్ నాయకులు అంటున్నారు,

## సిపిఎం మండల కార్యదర్శిగా - అలవాల సత్యవతి



గార్ల (గౌతమ్ న్యూస్): స్థానికమండల సిపిఎం నూతన కార్యదర్శిగా అలవాల సత్యవతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ శనివారం మండల కేంద్రంలో వెల్లడించారు. వర్తక సంఘం భవనంలో సీతారాం ఏచూరి నగర్ సావిత్రమ్మ ప్రాంగణంలో నిర్వహించిన సిపిఎం పార్టీ 9వ మండల మహాసభలో అలవాల సత్యవతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో కృషి చేయాలని శ్రేణులకు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కేంద్ర రాష్ట్ర జిల్లా నాయకులు జి నాగయ్య పి సోమయ్య సాదుల శ్రీనివాస్, అలవాల రామకృష్ణ కందునూరి ఈశ్వర్ లింగం, కవిత బుక్ హరి నాయక్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు చేయూత

### ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలంలోని శివంపేట, దొంతి గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు ప్రోత్సహం నిమిత్తం ప్రముఖ సంఘసేవకులు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన స్వంత నిధులనుండి 10,000 పదివేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ నేటి యువత చేదు మార్గంలో పోకుండా చదువుతో పాటు, క్రీడారంగంలో కూడా రాణించాలని తెల్పుతూ ఇంకా బవిష్యత్తులో వివిధ రంగంలో ప్రతిభ చూపిన యువతకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని తెల్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శివంపేట దొంతి గ్రామాలకు చెందిన క్రీడాకారులు తరుణ్ తేజ్, పాటు నాయకులూ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాసగౌడ్, లక్ష్మినర్సయ్య, ఎల్ఐసి శ్రీను, కొత్త శ్రీను, మేస్త్రి వెంకటేష్ లు పాల్గొన్నారు

## "ముద్ర "రుణ తో ప్రజల జీవితాల్లో వెలుగు

### మోడీ సంక్షేమ పథకాల తో ప్రజలు సంతోషం!!

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్!!!



రామన్ గౌడ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు ఈ దేశంలోని ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపుతుందని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా జీవితాలను గడుపుతున్నారని వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అన్నారు, ముద్ర రుణంతోపాటు విశ్వకర్మ యువజన పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన కుల వృత్తుల వారు ఈ పథకం ద్వారా రుణం పొంది ఉపాధి పొందుతున్నారని తమ కాళ్లపై తాము జీవిస్తున్నట్లు ప్రజలు ఎక్కడ చూసినా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి జై కొడుతున్నారని ఆయన అన్నారు, ఇప్పటివరకు మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం వల్ల మరోసారి సంక్షేమ పథకాలకు గతంలో కంటే రెట్టింపు పెంచుతూ ముద్ర రుణాలను 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచడం గొప్ప విశేషమని అన్నారు, వీటితోపాటు అనేక సంక్షేమ పథకాలు ఈ దేశంలో అమలవుతున్నాయని అందుకే ప్రజలు మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పట్టం కట్టి అధికారం ఇచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం రాబోతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల కంటే రెట్టింపు పథకాలను తెలంగాణలో అమలు చేసి తెలంగాణలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటామని ఆయన అన్నారు, ఎలాంటి వ్యక్తిగత గ్యారెంటీలు లేకుండా రుణాలు ఇస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తమ తమ వ్యాపారాలను మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు,

# ప్రజా ప్రభుత్వంలో ప్రజాసేవకే అంకితం!!

## విపక్షాల ఆరోపణలు మానుకోవాలి!!

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజాసేవ చేయాలనేటువంటి విధానంతో ముందుకు సాగుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవుజా నాయక్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరల జనార్ధన్ అన్నారు, శనివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల గురించి సంక్షేమం గురించి ఒక్కరోజు కూడా పట్టించుకోన్నటువంటి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలకు నానా విధాలుగా ఇబ్బందులు గురిచేసి ఆ రోజుల్లో పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు, కానీ ప్రస్తుత కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోయావత్తు మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ తీసుకునేటటువంటి నిర్ణయా లలో భాగంగా గత 11 సంవత్సరాల కాలంలో ఏక్కడ కూడా విపత్తు సమయంలో నష్టపోయిన వారి కుటుంబాలను రైతులను ఆదుకోవడానికి గత చేతకాని ప్రభుత్వాలను నడిపిన పార్టీలకు చంపపెట్టుగా నేడుకాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వనపర్తి జిల్లాలో దాదాపుగా 253 పాక్షికంగా ఇల్లు దెబ్బతిని ముగ్గురి ఇల్లు పూర్తిగా కోల్పోయి ఉన్న వారికి దాదాపుగా 45 లక్షల రూపాయలు మధ్య దళారీ లేకుండా వారి వారి ఖాతాలో పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. జీవో నెంబర్ 31 ద్వారా ఈ జిల్లాలో దాదాపుగా 1900 వందల ఎకరాలకు సంబంధించినటువంటి 2400 రైతులు ఈ మధ్యకాలంలోనే వర్షాలకు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారంగా ఎకరాకు పదివేల చొప్పున ఈ జిల్లాలో ఒక కోటి 98 లక్షల 67 వేల 750 రూపాయలు దాదాపుగా ఈ వనపర్తి జిల్లాలో 20 రకాల పంటలు వేసిన వారికి రైతన్నని ఆదుకోవాలని సంకల్పంతో ఈ కష్టకాలంలో చేయుటనందించి నష్టపారిహారం



ఇచ్చినటువంటి ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు ఈ మధ్యకాలంలో కొంతమంది విపక్ష పార్టీల నాయకులు రైతులకు మేమేదో అధికారంలో ఉన్నప్పుడు పూర్తిస్థాయి రుణమాఫీ చేసినట్టుగ పావులా కడితే పావులా మాఫీ చేస్తామని చెప్పడానికాగత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన పంట కాలువలు మిగిలిపోయిన పూర్తి చేసినట్టుగా ఉద్యమాలు చేస్తున్నారు. రైతుబంధు గుట్టలకు వ్యవసాయ యోగ్యం కానీ భూముల పేరిట మోసం నిధులు ఇచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతంగానికి సరైన సమయంలో సరైనస్థాయిల అందించపోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు, ఈనెల 29న టిఆర్ఎస్ పార్టీ వనపర్తిలో చేపట్టబోతున్న రైతు ప్రజా సదస్సు మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగమని అన్నారు, టిఆర్ఎస్ తలపెట్టిన ఈ సదస్సు సరైన కాదని అన్నారు, త్వరలోనే నిజమైన రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 15వేలరూపాయల ఇవ్వబోతుంది. అంతేకాకుండా కొంత సాంకేతిక కారణాల వలన పాస్ బుక్ లో ఒక పేరు ఆధార్ కార్డులో ఒక పేరు బ్యాంక్ అకౌంట్ లో ఒక పేరు ఓటర్ కార్డులో ఒక పేరుఉండడం వలన అట్టివారికి వారికి రుణమాఫీ కాలేదు అటువంటివి కూడా త్వరలోనే ప్రభుత్వం తప్పులను సరిచేసి విధంగా సంబంధిత వ్యవసాయ అధికారులకు గతంలోని ఆదేశాలిచ్చినందున అట్టి సమయములో విచారణ జరిపిన వారి పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందిన వెంబడే మాఫీ అవుతాయని అన్నారు, ఈ విషయంపై ముఖ్యమంత్రి స్పష్టంగా తెలపడం జరిగిందని వారు అన్నారు, వనపర్తి జిల్లా ప్రజలు ఇప్పటికైనా గమనించి విపక్షాల ఉచ్చులో పడకండి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మనవి చేస్తున్నామని తెలిపారు ,తెలంగాణ పిసిసి అధ్యక్షులు పెద్దలు మాన్యులు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు, నియోజక వర్గ ఇంచార్జ్ లకు, డీసీసీ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు గౌరవ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,గ్రామ, మండల, నియోజక వర్గం, జిల్లా స్థాయి లలో ప్రభుత్వం వేయబోతున్న నామినేటెడ్ పోస్టులలో ఇంతకాలం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు వారి, వారి స్థాయిలలో ప్రాధాన్యత ఇవ్వాలి. అనిమొదటి నుంచి పార్టీ లో ఉంటూ క్రియాశీకంగా, చిత్తశుద్ధి తో, అంకిత భావంతో ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన నాయకులను పార్టీ ఈ సందర్భంగా గుర్తించి వారి స్థాయికి తగిన విధంగా నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడం అభినందనీయమని అన్నారు, అన్నారు ,ప్రధానంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు ఇలా మీ పరిధులలో ఉండే అన్ని రకాల నామినేటెడ్ పోస్టులలో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకులకు చోటు కల్పించాలని ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామం అని ఈ సందర్భంగా అన్నారు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో అందరూ సమఆలోచనతో ముందుకు నడుచుకొని తాటిని బలోపేతం చేస్తామని అన్నారు, ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తోపాటు రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి దేవ్జ నాయక్ వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు యాదయ్య జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్ బాలరాజు సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎండి ఇర్షాద్ పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెంటన్న సింగర్ నాయకులు సహదేవుడు శనాయిపల్లి వెంకటస్వామి గౌడ్ గోపాల్పేట సోషల్ మీడియా కావలి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది,

## ముద్ర రుణం!! విశ్వకర్మ తో ప్రజల జీవితాల్లో వెలుగు!!

### బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్!!

# మోడీ పథకాలు అద్భుతం!!

భారతీయ జనతా పార్టీ కేంద్రంలో గత పది సంవత్సరాల పరిపాలనలో అద్భుతమైన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపట్టి ఈ దేశంలోని చిన్న మధ్య తరహా కార్మికులతో పాటు రైతులను మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ పేద ప్రజలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మును రవీందర్ అన్నారు, ఇప్పటివరకు కేంద్రంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలలో ముఖ్యంగా విశ్వకర్మ



మున్నూరు రవీందర్

యోజన, పథకం తో పాటు ముద్ర మైక్రో యూనిట్స్ డెవలప్మెంట్ ఏజెన్సీ పథకం అద్భుత ఫలితాలను సాధిస్తుందని ఆయన అన్నారు, ఈ పథకాల ద్వారా ఉపాధి లేక తల్లడిల్లుతున్న వెనుకబడిన కులాల ఎస్సీ ఎస్టీ బీసీ జాతులకు తక్కువ వడ్డీకి ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు ఇవ్వడం ఆదుకోవడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు, ఈ పథకం ద్వారా రుణాలు పొంది ఉపాధి పొందుతూ తిరిగి బ్యాంకులకు చెల్లిస్తూ ఇతరులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ దేశంలోని దాదాపు 50 కోట్ల మంది ప్రజలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు, నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ముద్ర రుణాన్ని ఏకంగా 20 లక్షల పెంచారని మీరు ఎంతో శుభదాయకమని ఆయన అన్నారు,

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో శనివారం రోజున ఏఐటియుసి మున్సిపల్ కార్మిక రంగం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్ కార్యదర్శి వి జైపాల్ రెడ్డి మెట్పల్లి మున్సిపల్ కార్మికులను కలిసి సమావేశమై చర్చించి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఈఎస్ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు, చీపిరిలు, సబ్బులు, బూట్లు, బ్లౌజులు, వెంటనే ఇవ్వాలి అలాగే వీరికి జీతాలు 1 నుండి 5 తారీకు లోపు జీతాలు ఇవ్వాలి రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ 01 0 హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి %జూ% పండగ సెలవులు %ణహీూ% సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలి అలాగే క్యేటరింగ్ ల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలి పై సమస్యల మీద తక్షణమే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్, నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, టి సుమన్, వాజిద్, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా బయ్యారం మండల సిపిఎం 9వ మహాసభలు..

## పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీను...



బయ్యారం,(గౌతమ్ న్యూస్): ప్రజల సొమ్మును దేశ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బొందలపాటి ప్రసాద్ రావు నగర్ లో సీతారాం



ఏచూరి ప్రాంగణం నందు ఎన్.చంటి, విజయ, వెంకన్న అధ్యక్ష వర్గంగా తొమ్మిదవ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టలు కొడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజురోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ..హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు ,ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా ప్రాంగణంలో పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, కుంట ఉపేందర్, కందునూరి శ్రీను, గార్ల మండల కార్యదర్శి సత్యవతి ,మండల కార్యదర్శి నంబూరు మధు మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు ,శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

# పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహనా - పెద్దేముల్ ఎస్ ఐ గిరెన్న



తాండూర్(గౌతమ్ న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలో శనివారం పోలీసు



సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పిహెచ్ హైస్కూల్ పెద్దేముల్ విద్యార్థులతో పెద్దేముల్ ఎస్ఐ మరియు పోలీస్ బృందం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పోలీసు ల విధులు, స్టేషన్ వర్క్ డొమైన్‌లు, రికార్డ్స్ .మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలం దంతం పల్లి గ్రామానికి చెందిన కన్నారం పోచమ్మ, ఇటీవల అనారోగ్యం కారణం వల్ల, మృతి చెందిన విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకుని, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, బాధిత కుటుంబానికి పరామర్శించి, ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు, రైతు సమావేశం అధ్యక్షులు నాగేశ్వరరావు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్గేష్, చేతుల మీదగా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, అందజేశారు,ఇట్టి కార్యక్రమంలో, శ్రీనివాస్ పార్వతులు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన లీడర్ బానోత్ లోకేష్ ను సన్మానించిన

## సంస్థ మేనేజర్ జక్కుల సతీష్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక దైవ కృప అనాధ శరణాలయంలో జరిగిన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లీడర్స్ మీట్ లో నూతనంగా చేరి ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ ఆథారిటీ పరీక్షలో అర్హత సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన లీడర్ బానోత్ లోకేష్ ను సంస్థ మేనేజర్ జక్కుల సతీష్, వేముల వినోద్ కుమార్, లీడర్ స్వప్న లు సన్మానించారు.150 సంవత్సరాల చరిత్ర కల్గిన టాటా కంపనిలో పని చేయటం చాలా సంతోషంగా ఉందని, ఈ సంస్థ ద్వారా మరెంతో మంచి స్థాయికి ఎదిగి ఎంతోమందికి ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పిస్తానని, మహబూబాబాద్ లో టాటా ఇన్సూరెన్స్ సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని దైవకృప ఫౌండర్ లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా టాటా ఇన్సూరెన్స్ కంపెనీ లీడర్లు, అద్వయిజర్లు 100పైగా పాల్గొన్నారు.

# 20 లక్షల వరకు రుణ పరిమితి!! కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం!!

# భారీగా ముద్ర రుణాల పెంపు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): దేశంలో చిన్న మధ్యతరహా సాంప్రదాయ రంగంలో సూక్ష్మ పారిశ్రామికవేతలకు బ్యాంకు పరిమితిని అందించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో 2015 16 సంవత్సరంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన మైక్రో యూనిట్స్ డెవలప్మెంట్ రిఫైనల్ ఏజెన్సీ (ముద్ర) %వీఖణ=ూ% ప్రారంభించిన ఈ పథకం అద్భుత ఫలితాలు సాధిస్తూ దేశంలోని అన్ని రంగాల్లో వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు చెందిన చిన్న తరహా మరియు కుటీర పరిశ్రమలతో సైతం ఈ పథకం ద్వారా రుణాలను



అందిస్తూ ఆదుకుంటున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందని చెప్పవచ్చు, 2015 ఏప్రిల్ 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని మూడు దశల్లో ప్రవేశపెట్టారు మొదటి దశ శిశు, రెండవ దశ కిషోర్, మూడో దశ తరుణ్ పేరుతోనా రుణాలను అందిస్తూ వ్యాపారస్తులను ఆదుకుంటున్నారు, శిశు పథకం కింద మొదటిగా 50వేల రూపాయల రుణం ఆ తర్వాత కిషోర్ పథకం ద్వారా 50 నుంచి 5 లక్షల వరకు రుణాలు, మూడో దశలో తరుణ్ విభాగం నుంచి 5 లక్షల నుంచి ఏకంగా 20 లక్షల వరకు ఈ పథకం ద్వారా రుణాలను అందిస్తున్నారు, దేశవ్యాప్తంగా ఈ పథకంలో శిశు రుణాల

Pradhan Mantri mudra Yojna

కింద 60% ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది, దేశంలో సాంప్రదాయ వృత్తుల్లో పనిచేస్తున్న దాదాపు 60 శాతం మంది మహిళలే ఈ పథకంలో లబ్దిదారులుగా ఉండడం విశేషం, రుణ పరిమితిని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో ఈ పథకం పరిమితి 20



లక్షల వరకు పెంచడం పట్ల దేశవ్యాప్తంగా వ్యాపారస్తులు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రధాని యోజన పథకం కింద గత ఎనిమిది సంవత్సరాల కాలంలో శాతం కోట్ల ఖాతాదారులకు 23,2 లక్షల కోట్ల రూపాయల రుణాలను అందించారు ఈ పథకంలో ఎక్కువ శాతం దాదాపు 50 ఒక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన కులాలు ఉన్నారు, ఇప్పటివరకు 10 లక్షలు వరకు ఉన్న ముద్ర రుణం 20 లక్షల వరకు అందిస్తున్నారు, కేంద్ర నిర్ణయం ప్రకారం గతంలో తీసుకున్న తరుణ్ రుణాలను తిరిగి చెల్లించిన లబ్ధిదారులకు మాత్రమే 20 లక్షల రూపాయల రుణం అందుతుందని కాబట్టి గతంలో రుణం పొందిన లబ్ధిదారులు వ్యాపారస్తులు సాంప్రదాయ వృత్తుల కార్మికులు



బ్యాంకులకు తమ రుణాలు చెల్లించి తిరిగి మళ్ళీ రుణాలు పొందాలని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం, ఈ పథకం కింద రుణం పొందుతున్న లబ్ధిదారులకు శాతం వడ్డీ తో అందిస్తున్నారు, ప్రవేట్ బ్యాంకులో ప్రభుత్వ బ్యాంకులతో సహా ఈ రుణాలను ఇస్తున్నట్లు ముద్ర మైక్రో యూనిట్స్ డెవలప్మెంట్ రిఫైనల్ ఏజెన్సీ పథకం యొక్క లక్ష్యం, పరిశ్రమలు సాంప్రదాయ వృత్తులను బట్టి దశలవారీగా ఈ రుణాలను శిశు, కిషోర్, తరుణ్ అనే మూడు రకాల పద్ధతుల ద్వారా రుణాలు అందిస్తారని కేంద్ర ప్రభుత్వం తమ విధివిధానాలను ప్రకటించింది, ఈ రుణాల కోసం అర్హులైన లబ్ధిదారులు వ్యాపార వృత్తులను బలోపితం చేసుకోవడానికి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది,

# తరచూ ప్రమాదాలతో రక్తమోడుతున్న వెల్లుల రహదారి

మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): ప్రమాదాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలతో తరచూ వెల్లుల రహదారి రక్త మోడుతోందని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. ఆమె శనివారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం వెల్లుల్ల ఎల్లమ్మ సమీపంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దానిపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. రహదారిపై ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. రహదారుల పై ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతివారం వేలాదిగా భక్తులు దర్శిస్తుంటారని, దీంతోపాటు మెట్పల్లి, ఆత్మకూర్ రహదారిపై నిత్యం వందల కొద్ది వాహనాలు నడవడమే గాక వెల్లుల మార్గం



గుండా భీమ్గల్ వరకు ఎంతో మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి రహదారిపై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనువైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేయడంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో వెల్లుల్ల రోడ్డును రిపేర్ల పేరిట నాసిరకమైన పనులు చేపట్టి కాంట్రాక్టర్లు డబ్బులు దండుకున్నారని ఫలితంగా ప్రయాణించడానికి వీలు లేని వెల్లుల రోడ్డుపై ప్రయాణాలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే వెల్లుల ఎల్లమ్మ సమీపంలో ప్రమాదాల నివారణకు అనువైన చోట స్పీడ్ బ్రేకర్లు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ విగ్రహం లా మారకుండా ప్రమాదాలకు కారణమవుతున్న వెల్లుల్ల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన వంతెన పై సైడ్ వాల్స్ నిర్మించాలని వంతెన కు సమీపంలో రాత్రిపూట వెలగకుండా ఉన్న హైమాస్ లైట్ ను పునరుద్ధరించాలని కోరారు

# రూ.1.90కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

## 26వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలులు ప్రారంభించిన ఎమ్మెల్యే.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అతిత్వరలోనే సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 14, 28, 29, 26వార్డుల్లో రూ.1.90లక్షల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి డ్రైన్ల నిర్మాణాలకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు, 26వ వార్డు పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో పక్కా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పక్కాగా పూర్తి చేస్తామని, ఇప్పటికె చాలావార్డులో ఆంతర్గత రోడ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన రోడ్లు, బస్తి ప్రధాన రహదారులకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ములు ఏర్పాటుకు కృషి జరిగుతోంది తెలిపారు. తాజాగా కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ 'కుడ' ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో జారీ అయిందని,



'కుడ'ఏర్పాటుతో ఈ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిస్కారానికి రూ.450కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డి.ఈ రవి, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఏ.ఈ నవ్య జ్యోతి, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, బండి నరసింహా, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, వేణు, ఆమని, లక్ష్మణ్, నాయకులు దుర్గరాసి వెంకన్న, రమణమూర్తి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధనలక్ష్మి, వార్డు ప్రజలు, రాజక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నాం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.వారందరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు ఈరోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి,ముర్రేడు వాగు బ్రిడ్జి,గణేష్ టెంపుల్,సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు ఎస్సైలు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు




సేవలందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి,విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం - 27 - అక్టోబర్ - 2024

# అయోడిన్ ఉప్పు వాడటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం.



### వైద్యాధికారి కందుల దినేష్.

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల పై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ శనివారం టేకులపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు ఉపాధ్యాయ సిబ్బందికి అవగాహన సమావేశం మరియు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల ముఖ్యంగా స్త్రీలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని గర్భవతులో పాలిచ్చే తల్లులకి ఎక్కువ అయోడిన్ అవసరం ఉంటుందని అయోడిన్ లోపం వల్ల అధిక బరువు గర్భధారణ లో లోపాలు, గర్భస్రావం నిర్జీవ జననం పుట్టిన శిశువుకి మెదడు అభివృద్ధిలో లోపాలు తద్వారా పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం జ్ఞాపకశక్తి తగ్గటం జుట్టు ఊడిపోవడం కిడ్నీ సమస్యలు, కాలేయ సమస్యలు, గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయని అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని దీనితోపాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు, చేపలు, రొయ్యలు, గుడ్లు, పాలు పాల పదార్థాలు, అన్ని రకాల తాజా ఆకుకూరలు కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు , ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు ఆరోగ్య సహాయకురాలు సులోచన, చంద్రకళ, స్టాఫ్ నర్స్ సీత, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు ఆసరా.

### 166 మంది లబ్దిదారులకు రూ.61.65లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద కుటుంబాలకు వరమని, ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని 166 మంది సిఎంఆర్ఎఫ్ పథకం క్రింద రెండో దఫా మంజూరైన చెక్కులను శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత ప్రభుత్వం విధించిన రూ.60వేల కటాఫ్ నిబంధనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం వల్ల పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ నిబంధనను సడలించాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో వైద్యంకోసం పేదలు వెచ్చించి ప్రతి పైసా ప్రభుత్వం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేస్తే పేదలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి నష్టపోయేపరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పేదలకు అందేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, పాలమురి శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు నునవాత్ గోవిందు, గోపాల్ రావు, బోయిన విజయకుమార్, దుర్గ, సత్యనారాయణ చారి, మురళి, లక్ష్మీనారాయణ, సపవట్ రవి ఖయుమ్ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి లో 15వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం!!




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): శనివారం టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 వ విడత సామాజిక తనిఖి ప్రజా వేదిక ను జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవి ఆడిట్ చేయగా జరిగిన మొత్తం పనులు 575 కూలీల ఖర్చు 47762179 మెటీరియల్ 2580666 మొత్తం 50343385 ఇందులో రికవరీ 22096 పెనాల్టీ 22500 నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మండలంలో అనేకమంది, లబ్ధి పొందారని, ఉపాధి కల్పించడంలో దిక్సూచిగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎం సాయి జ్ఞానేందర్, జిల్లా విజిలెన్స్ అధికారి రమణ ఎంపీడీవో రవీంద్ర రావు , అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి అనూష, అంబుడ్స్ మెన్ ప్రకాష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి ప్రకాష్ , ఎంపీ ఓ గాంధీ , స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏ రమేష్,ఏపీవో కాలంగి శ్రీనివాస్,ఈసీ తిరుపతయ్య,కార్యదర్శులు ఉపాది హామి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



హనుమకొండ(గౌతమ్ న్యూస్): హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట ఎమ్మెల్యే నివాసంలో ఎంబిబిఎస్ సీట్లు సాధించిన చింత చరణ్, బైరం హర్షిని, సావుల సింధూజ అనే విద్యార్థులకు వైద్య విద్య పరికరాలు అందించి వారిని శాలువాలతో ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఎంబీబీఎస్ పూర్తి అయ్యేవరకు ఏ అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి అనిల్ కుమార్, మన్నే బాబురావు మరియు విద్యార్థుల తల్లి దండ్రులు, తదితరులుపాల్గొన్నారు.

# "ఆయుధ కర్మాగారాన్ని" వెంటనే నిలుపుదలచేయాలని డిమాండ్




పోలవరం (గౌతమ్ న్యూస్): ఏలూరుజిల్లా జీలుగుమిల్లి మండల సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండలకమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న "ఆయుధ కర్మాగారాన్ని" వెంటనే నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో ఆయుధ కర్మాగారం పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు జరిగితే స్థానిక గ్రామస్తులందరూ ఒకేతాటిపై వచ్చి మాకొద్దు ఈ ఆయుధకర్మాగారం అంటూ వ్యతిరేకించారు.తౌణం గంగులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ప్రస్తుతం కూటమిప్రభుత్వం మళ్లీ ఈవిషయాన్ని తెరపై తీసుకువచ్చి "ఆయుధ కర్మాగారం నిర్మించడమే" లక్ష్యంగా పెట్టుకొని పనిచేయడం గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేయటమే అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఆయుధ కర్మాగారం నిర్మించడం విషయంలో కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో జన సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశ ంలో పార్టీ మండల కార్యదర్శి తెల్లం.దుర్గారావు,ఎస్.సీతారామయ్య,దావీదు,ఎన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం - పాల్వంచ జంట నగరాల అభివృద్ధి కోసం కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు

### విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు వెల్లడి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విలేకరుల సమావేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అధికారులకు పలుమార్లు రిప్రజెంటేషన్లు అందించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (%ఖఖణూ%) ఏర్పాటు కోసం జీవో 177 జారీ చేసిందన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. (కుడ) ఏర్పాటు అయితే నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం అవుతుంది.కేంద్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంటుంది, పరిశ్రమలు వస్తాయి, నిధులు పెద్ద మొత్తంలో వస్తాయన్నారు. ముఖ్యంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు.జె ఎన్ టి యు లాగా కె ఎస్ ఎం ను అటానమస్ యూనివర్సిటీ చేయాలన్నారు 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం అభివృద్ధి జూ పార్క్ వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా కొత్తగూడెం - పాల్వంచ బైపాస్ రోడ్డు కోసం కోటి రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసిరెడ్డి మురళి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జములయ్య, ఏ సాయిబాబా, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, నేరెళ్ల రమేష్, కోటం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను సాధిద్దాం

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శ్రమజీవుల రాజ్యం కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన భారత విప్లవోద్యమ అమర వీరులను నవంబర్ 1నుండి 9వరకు స్మరించుకుందామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మాస్ లైన్ జిల్లా కమిటీ ముద్రించిన అమరవీరుల కరపత్రాన్ని శనివారం వ ుహబూబాబాద్ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలపై సాగుతున్న దోపిడీ అణిచివేత వివక్షతలకు వ్యతిరేకంగా జరిగిన సయుధ, సమరశీల పోరాటాల పెల్లుబికినాయని అన్నారు. ఆదివాసీలు దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు నడిచాయని అన్నారు. అందులో మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నగ్జల్ బరి, శ్రీకాకుళ%శీ%, గోదావరి లోయ గిరిజన రైతాంగ పోరాటాలు లలో వేలాదిమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, నిండు జీవితాలను త్యాగం చేశారని అన్నారు. అమరవీరులు ఏ లక్ష్యసాధన కోసం అయితే చనిపోయారో ఆ లక్ష్యం నేటికీ నెరవేరలేదని నేడు కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక ప్రజావ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తున్నాయని అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమైనయని ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల కలలను వమ్ము చేశారని విమర్శించారు. పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు, వివక్షతలు నేటికీ కొనసాగుతున్నాయని, అరికట్టాల్సిన పాలకులే ప్రోత్సహించటం సిగ్గుచేటని అన్నారు. భారత రాజ్యాంగం, అది ఇచ్చిన హక్కులను కాలరాస్తున్న మతతత్వ, కులతత్వ శక్తులను ఎండగట్టి సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీల గుత్తాధిపత్యాన్ని వారి శ్రమ దోపిడిని అంతం చేయటమే అమరవీరులకు నిజమైన నివాలని అన్నారు. అమరవీరుల ఆశయాలను విప్లవ లక్ష్యాలను గ్రామ గ్రామాన ప్రజలలో విస్తృత ప్రచారం చేయటానికి నవంబర్ 1 నుంచి 9 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి ములుకూరి జగ్గన్న, సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, కేసముద్రం మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య, డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, మండల నాయకులు పూజారి లచ్చయ్య, ధనుంజయ, పరమేష్ వెంకన్న తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# గవర్నర్ సారు దళితుల పైన దయ చూపరా..?

### షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా అభివృద్ధి లో వెనుకబడ్డ దళితుల గురించి ప్రస్తావించకపోవడం శోచనీయం బాధాకరమని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఏరియా నుండి శనివారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా దళితులు, గిరిజనులు ఒకే దృష్టితో ప్రభుత్వాలు అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే సాధ్యమైందని సూచించారు.పాలక ప్రభుత్వాలు కన్నకలలు నెరవేరాలంటే అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే వికసిత్ భారత్ ఆకాంక్ష నెరవేరుతుందని ఆకాంక్షించారు. రాజ్యాంగం కల్పించిన అభివృద్ధి, హక్కులు వెనుకబడ్డ ప్రాంతంలో అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాల దళితులకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% పాలకులు అమలు చేయడం లేదని ఈ విషయాన్ని గవర్నర్ సారు దృష్టిసారించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బి టి పి ఎస్, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, సింగరేణి గనులు ఉన్న కొత్త నోటిఫికేషన్ లో దళిత నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రాతినిధ్యం ప్రాధాన్యత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతంలో అసమానతలు,వివక్షత, అణచివేత నిరక్షరాస్యత,నిరుపేదరికంలో అనారోగ్యాల బారిన పడి మరణాలు సంభవించేది దళితులేనని దీన్ని గవర్నర్ దృష్టి మళ్లించి ప్రభుత్వాలకు సూచన చేయాలని బొమ్మెర శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన



### ఏఅడ్డుకున్న పోలీసులు
### ఏమద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలు

హనుమకొండ (గౌతమ్ న్యూస్): హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం రాత్రి పద్మాక్షి గర్ల్స్ హాస్టల్లో ఉండే మహిళ విద్యార్థులను ఉన్న పళంగా ఖాళీ చేయమని చెప్పిన కాకతీయ యూనివర్సిటీ అధికారుల పనితీరు సిగ్గుచేటని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేస్తున్న నిరసన పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ.. కేయూలో అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తక్షణమే యూనివర్సిటీ అధికారులు స్పందించి విద్యార్థినిల పట్ల దురుసుగా వ్యవహరించిన అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# సింగరేణి ఆధ్వర్యంలో రేంజర్స్ కి స్కౌట్ అండ్ డైట్ యూనిఫామ్ అందజేసిన

### సింగరేణి కార్పొరేట్ జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి పి సామ్యూల్ సుధాకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోవర్స్ - రేంజర్స్ కి స్కౌట్ - గైడ్స్ యూనిఫామ్ అందజేత.భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు తేదీ: 26.10.2024 న సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి గారి ఛాంబర్ నందు నూతనముగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు చేరబోయే సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ రోవర్స్ - రేంజర్స్ కి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ నూతన యూనిఫాం లను అందజేశారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవాభావం నాయకత్వపు లక్షణాలను అలవాటు చేసుకునే విధంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుంది అందులో భాగంగా సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ లోని రోవర్స్ - రేంజర్స్ నీ కూడా జాతీయ స్థాయిలో రాష్ట్రపతి మరియు రాష్ట్ర స్థాయి గవర్నర్ అవార్డులు అందుకునే విధంగా రోవర్స్ - రేంజర్స్ కి శిక్షణనీ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో కొంతమంది విద్యార్థులకు ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా ముందుకు తీసుకొచ్చేందుకు గాను ఈ రోజు స్థానిక కొత్తగూడెం పట్టణంలోని సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ రోవర్స్ అండ్ రేంజర్స్ కి స్కౌట్ - గైడ్స్ యూనిఫామ్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ తో పాటు డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం జి.కే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎంసి.పోస్నెట్, స్కౌట్ మాస్టర్, రోవర్ స్కౌట్ లీడర్స్ వి.వెంకటస్వామి, ఎల్ గోపాల కృష్ణ, పి .రామస్వామి, కె వి. ప్రసాద్, ఎం. కొమరయ్య, సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సపల్, రవి , వారి అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# అమరవీరులను స్మరించుకుంటూ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ ఎల్లంపేట్ క్రాస్ రోడ్డు వద్ద మైదానంలో పోలీస్ శాఖపరమైన క్రికెట్ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రారంభించడం జరిగింది. శనివారం తొర్రుర్ సబ్ డివిజన్ పోలీస్ టీం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏ.ఆర్ టీం మధ్యలో అట కొనసాగింది. మొదట బాటింగ్ ఎంచుకున్నా తొర్రుర్ టీం 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా ఏ.ఆర్ టీం 68 పరుగులు తీసి విజయం సాధించింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ శనిగపురం వద్ద మైదానంలో పోలీస్ శాఖపరమైన క్రికెట్ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రారంభించడం జరిగింది.



శనివారం తొర్రుర్ సబ్ డివిజన్ పోలీస్ టీం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏ.ఆర్ టీం మధ్యలో అట కొనసాగింది. మొదట బాటింగ్ ఎంచుకున్నా తొర్రుర్ టీం 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా ఏ.ఆర్ టీం 68 పరుగులు తీసి విజయం సాధించింది. ఆదివారం ఉదయం మిగతా టీమ్స్ మధ్యలో క్రికెట్ ఉంటుందని గెలిచిన వారు ఫైనల్స్ ఆడటం జరిగితుందని ఎస్పీ తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరించుకుంటూ పోలీస్ శాఖ పరంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అన్నారు.



# జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని




నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండలంలోని మూడు చెక్కలపల్లి గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్ర జాతీయ పోటీలకు ఎంపికైంది ఇటీవల హనంకొండలో జరిగిన అండర్ 19 పోటీలలో పాఠశాల కు చెందిన నాగేశ్వరి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచింది నవంబరు మొదటి వారంలో మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయికి త్వరలో జరగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు నాగేశ్వరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థినీలు పలువురు నాగేశ్వర్ ని అభినందించారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 353వ రోజు అన్నదాన కార్యక్రమం




వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున బుర్ర నరేష్ - దివ్య దంపతుల కుమారుడు " బుర్ర సాత్విక్ " పుట్టినరోజు సందర్భంగా బుర్ర నరేష్ - దివ్య దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 353వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్ర నరేష్ - దివ్య , బుర్ర సాత్విక్ , బుర్ర సహస్ర , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

## :జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్ (గౌతమ్ న్యూస్): ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాసత్య శారదా అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు, వయోవృద్ధులు వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మొత్తం (8) దరఖాస్తు లు సమర్పించగా, అందులో 4 డీఆర్డీఓ, 3 సంక్షేమ శాఖ, 1 సివిల్ సప్లైస్ కు చెందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు ఉన్నారు.



# ఝార్ఖండ్ ఎన్నికల అంబాసిడర్ గా మహేంద్ర సింగ్ ధోని



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): భారత క్రికెట్ దిగ్విజయం మహేంద్రసింగ్ ధోని ఝార?ండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించనున్నారు. వచ్చే నెలలో జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి, ధోని సొంత రాష్ట్రం ఝార?ండ్ కావడంతో ప్రజలపై ప్రభావం చూపే సెలబ్రిటీ సామాజిక బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ భావించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కె.రవికుమార్ ప్రకటించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం కింద ఓటర్లలో అవగాహన కలిగించేందుకు మహేంద్ర సింగ్ ధోని, తోడ్పాటు అందిస్తారని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారంలో తన ఫొటోను వాడుకునేం దుకు కూడా ధోని, అంగీకరించినట్లు ఈసీ వెల్లడించింది.ఇదిలాఉంటే.. వచ్చే ఏడాది జనవరి 5తో ఝార?ండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది. దాంతో ఈ నవంబర్లో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది. ఇక 81 అసెంబ్లీ స్థానాలు కలిగిన ఝార?ండ్ లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి, ఈసారి ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను కూడ ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని , రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రిగారు పరిశీలించారు. ఈ యాప్లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి గారు సూచించారు. మంత్రిగారి సూచనల ప్రకారం యాప్లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్ను అందుబాటులోకి తీసుకురానున్నారు

# జాతీయ బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోల్తి రవికుమార్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): జాతీయ బి.సి. సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోల్తి రవికుమార్ ను నియమిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ , వరంగల్ జిల్లా ఇంఛార్జ్ సోల్తి సారయ్యగౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో వివిధ ప్రజాసంఘాలలో పని చేసినందుకు రవికుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియ మించడం జరిగిందని తెలిపారు.నా నియమాకానికి సహాకరించిన వారందరికి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ , నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

# కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): అక్టోబర్ 26. కొత్తగూడెం : సేవాలాల్ సేన సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేయడం వల్ల ఏజెన్సీ గిరిజన ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు ఏజెన్సీ హక్కులను గిరిజన ప్రజలు కోల్పోతారని వారికి రావాల్సిన ఉద్యోగాలు గిరిజన హక్కులు అన్ని కూడా హరిస్తాయని అన్నారు అభివృద్ధికి ఎవరు అడ్డంకి కాదని ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నా కూడా లక్ష్మీదేవిపల్లి ,చుంచుపల్లి ,సుజాతనగర్ ,మండలాలలో ఉన్న గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఉన్నాయని అన్నారు చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ ఉదాహరణగా తీసుకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతూ వస్తుందని ఈ మండలంలో సీఎంఆర్ షాపింగ్ మాల్స్, జీవి మాల్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్ ,మరెన్నో కార్పొరేట్ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయి కాబట్టి అభివృద్ధికి ఏజెన్సీ గ్రామాలు ఏ మాత్రం అడ్డంకి కాదని అన్నారు ఇది కేవలం కుట్రపూరితంగా ఈ గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ చేసి అక్కడున్న గిరిజన ప్రజల భూములను లాక్కునిందుకే కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల జోలికి వస్తే తాడో పేడో తేల్చుకోవడనికి సేవాలాల్ సేన వెనుకడుగు వేయదని అన్నారు.భారత రాజ్యాంగం ఏజెన్సీ చట్టాలను గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాలు ఈ జిల్లాలో అమలౌతున్నాయని,వాటిని కొంతమంది బడాబాబుల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రచారం అని అన్నారు.గిరిజన ప్రజలను అభివృద్ధి పేరిట మోసం చేయాలని చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ప్రాంతాలు1/70 చట్టం,పీసా చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఈ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ భాగాన్ని అభివృద్ధి పేరిట విధ్వంసానికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ వలన ఏజెన్సీ గిరిజన ప్రజలకు ఎలాంటి లాభమో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం వలన స్వయం 100 రోజుల ఉపాధి ఐటీడీఏ ద్వారా వచ్చే అభివృద్ధి పథకాలు సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్, ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీ వంటి పదవులతో పాటు వివిధ రకాల ఉద్యోగాలు గిరిజన ప్రజలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని, పీసా చట్టం ప్రకారం పీసా గ్రామ సభల ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కోల్పోతారని అన్నారు. కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి,సుజాతనగర్, పాల్వంచ మండలాల లోపల కొన్ని ఏజెన్సీ గ్రామాలను కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని హెచ్చరించారు.లేనియెడల దశల వారిగా ఉద్యమాలు ఆందోళనలు కార్యక్రమాలకు సేవాలాల్ సేన తీసుకుంటుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ బోడ రాందాస్ నాయక్ నాయక్ మాలోత్ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదలశాఖలో నియామకాలు

## 1597 మంది లష్కర్లు, 281 మంది హెల్పర్ల అవసరం

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రాయడం...చదవడం వస్తే చాలు నివాసం ఉంటున్న గ్రామంలోనే నీటిపారుదలశాఖకు చెందిన కొలువు చేతికి రానుంది. ఆయకట్టుకు నీరందించే ప్రధాన కాలువలు, డ్యామ్లు/రిజర్వాయర్ల పర్యవేక్షణ నిమిత్తం లష్కర్లను, హెల్పర్లను నియమించుకోవడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు 1597 మంది లష్కర్లు, గేట్ల ఆపరేషన్ కోసం 281 మంది హెల్పర్లను ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించుకోనున్నారు. విద్యార్హతతో సంబంధం లేకుండా, 45 ఏళ్లలోపు వయసు కలిగి... శారీరకదారుఢ్యం ఉన్నవారు అర్హులు. ఎంపికైన వారికి గౌరవ వేతనంగా ప్రతీనెల రూ.15600లు అందనుంది. ఈ నియామాకాల నేపథ్యంలో ప్రతీ ప్రధాన కాలువ పై నీటిపారుదలశాఖ నిఘా పెట్టనుంది. ప్రధానంగా వానాకాలంలో ప్రాజెక్టులు, చెరువుల నుంచి విడుదలయ్యే నీరు పొలానికి చేరుతుందా...?లేదా...? ఎక్కడైనా కాలువ దెబ్బతిందా...? దెబ్బతింటే ఇసుక బస్తాలు వేసి కాలువను కాపాడుకోవడం వీరి బాధ్యత. కాలువలో ఎంత ఎత్తుతో నీళ్లు వెళు న్నాయి? ఏ మేరకు నీళ్లు అవసరం? ఆయకట్టుకు ఎంతమేర నీరందుతుందనే సమాచారం కూడా వీరే సేకరిస్తారు. ఇటీవలే భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు మూడుచోట్ల గండ్లు పడ్డాయి. పలు చెరువులు తెగిపోయాయి. అయితే కాలువలపై పర్యవేక్షణ లేకపోవడంతోనే క్రమంగా చెట్లు, చెదలు పెరిగి, పూడిక కూడా చేరి, కాలువలు దెబ్బతింటున్నాయని అధికారులు సీఎం రేవంత్రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నియమాకాలకు సీఎం గ్రీన్సిగ్నల్ ఇచ్చారు. నియామక ప్రక్రియ చేపట్టడానికి వీలుగా సంబం?ధిత ఈఎన్సీ/సీఈ ఛైర్మన్గా, ఎస్ఈ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేస్తూ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఏయే చోట్ల లష్కర్లను నియమించుకోవాలనుకుంటున్నారో ఆ సమీప గ్రామాల్లో నివాసం ఉండేవారికే అవకాశం కల్పించనున్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

## హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్



హనుమకొండ(గౌతమ్ న్యూస్): ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ , జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలి

## మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): కామారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో లో ప్రకటించిన విధంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కుల గణన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు.తెలంగాణా రాష్ట్ర గీత కార్పొరేషన్ కు చైర్మన్, పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అన్నారు.గత ప్రభుత్వం హయాం లో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు,పెండింగ్ లో ఉన్న ఆబకారి శాఖ ఎక్స్ గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు, శాశ్వతంగా వికలాంగులయిన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని,యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, ఖానాపురం, చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్, కమలాపురం గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిప్టో కరెన్సీ ప్రమాదం!.. ఆర్‌బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ,:** క్రిప్టో కరెన్సీ ఆర్థిక స్థిరత్వానికి భారీ నష్టం కలిగిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ వెల్లడించారు. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అనే థింక్-ట్యాంక్ కార్యక్రమంలో 'శక్తికాంత దాస్' ఈ వ్యాఖ్యలు చేశారు. క్రిప్టో కరెన్సీ ద్రవ్య స్థిరత్వానికి మాత్రమే కాకుండా.. బ్యాంకింగ్ వ్యవస్థ మీద కూడా ప్రభావం చూపుతుంది. ఆర్థిక వ్యవస్థపైన క్రిప్టోల ఆధిపత్యం ఉండకూడదని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై సెంట్రల్ బ్యాంక్ నియంత్రణ కోల్పోయే పరిస్థితిని కూడా ఇది సృష్టించే అవకాశం ఉందని ఆయన అన్నారు. క్రిప్టో కరెన్సీ వల్ల కలిగే నష్టాలను గురించి తెలుసుకోవాలి. ఈ సమస్య మీద అందరికి అవగాహన ఉండాలి. క్రిప్టోకరెన్సీల వల్ల కలిగే నష్టాల గురించి ప్రభుత్వాలు కూడా తెలుసుకుంటున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. క్రిప్టోకరెన్సీల గురించి ప్రశ్నించిన మొదటి దేశం భారత్ అని ఆయన అన్నారు. భారతదేశ అధ్యక్షతన జరిగిన జీ20 సమావేశంలో క్రిప్టో అంశం మీద అవగాహన పెంపొందించడానికి ఒక ఒప్పందం జరిగింది. అప్పట్లో దీనిపైన తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేసిన మొదటి సెంట్రల్ బ్యాంక్ ఆర్‌బీఐ కావడం గమనార్హం. ఈ విషయంలో ఇప్పటికే కొంత పురోగతి సాధించాము. దీనిపై ఇంకా పనిచేయాల్సి ఉందని శాంతికాంత దాస్ అన్నారు. క్రిప్టోల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## రెండు చేతులు చాచి ఆహ్వానం పలుకుతున్నా అంటూ విజయ్ లేఖ



దళపతి విజయ్ కొన్ని గంటల్లో తన అభిమానులను కలవనున్నాడు. తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించిన తర్వాత తను తొలిసారి భారీ బహిరంగ సభలో పాల్గొంటున్నాడు. దీంతో రాజకీయాలపై ఆసక్తి ఉన్న దేశ ప్రజలు అందరూ ఆయన ఏం మాట్లాడనున్నాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం విల్లుపురం జిల్లా విక్రవాండిలోని వీసాలైలో విజయ్ పార్టీ తొలి మహానాడు కోసం భారీ ఏర్పాట్లు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచం కీర్తించే రీతిలో వీసాలైలో పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతాల వేడుకను జరుపుకుందామని కేడర్‌కు తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, నటుడు విజయ్ పిలుపునిచ్చారు. మహానాడుకు కొంత సమయం మాత్రమే ఉండడంతో కేడర్‌కు పిలుపునిస్తూ విజయ్ లేఖ రాశారు. రేపు జరిగే మహానాడు ప్రపంచమే కీర్తించే వేడుకగా నిలవబోతోందని, ఆమేరకు వేడుక జరుపుకుందామని కేడర్‌కు సూచించారు. పార్టీ జెండాలతో తరలిరావాలని, వీసాలైలలో అందరికీ ఆహ్వానం పలికేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. బ్రహ్మాండ ఏర్పాట్లు జరిగాయని, ఈ సిద్ధాంతాల వేడుకకు తన గుండెల్లో గూడు కట్టుకున్న ప్రతి అభిమాని, కేడర్‌ను సగర్వంగా ఆహ్వానిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తొలి మహానాడులో అందర్నీ తాను నేరుగా కలవనున్నట్లు వ్యాఖ్యలు చేశారు. ఇది సిద్ధాంతాల విజయపు వేడుక అని, రెండు చేతులు చాచి ఆహ్వానం పలుకుతున్నానని ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, భద్రత, సురక్షితంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. హృదయం అనే తలుపును వీసాలై సరిహద్దుల్లో తెరచి ఉంచి ఆహ్వానిస్తుంటానని, మహానాడులో కలుద్దాం..తమిళ మట్టి గెలుపు కోసం శ్రమిద్దాం...2026 మన లక్ష్యం అని ముగించారు. కాగా, ఈ మహానాడు కోసం చేసిన ఏర్పాట్లపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. జాతీయ రహదారి వెంబడి ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు హోరెత్తించడంతో వాటిని తొలగించే విధంగా హుకుం జారీ చేశారు. అలాగే, కోయంబత్తూరులో అయితే విజయ్, అన్నాడీఎంకే దివంగత నేత ఎంజీఆర్ చిత్ర పటాలతో ఫొటోలు, ఫ్లెక్సీలు వెలిశాయి.

## పోస్టాఫీస్ లో పేదల డబ్బు మాయం



ఎద్దపల్లి (గౌతమ్ న్యూస్ ) : కాయ కష్టం చేసుకునే మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం రూపాయి రూపాయి జమ చేసుకుని పోస్టాఫీసులో పొదుపు చేసుకుంటే బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నకిలీ పాసు పుస్తకాలతో లక్షల్లో మోసానికి పాల్పడి పేదప్రజలను మోసం చేసింది. నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి పొదుపు ఖాతాల్లోని డబ్బు స్వాహా చేసిన సంఘటన పెద్దపల్లి జిల్లా బేగంపేటలో జరిగింది. కాగా బేగంపేట పోస్టాఫీస్ ఎదుట ఖాతాదారులు తమ పాసు పుస్తకాలతో తమ డబ్బులు తమకు ఇప్పించాలంటూ డిపాజిటర్లు శనివారం ఆందోళన చేపట్టారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పేరుతో పల్లెల్లో తపాల శాఖ లావాదేవీలు జరుపుతోంది. బ్యాంకుల మాదిరిగా అన్ని నగదు లావాదేవీలు చేపడు తోంది. ఈ వ్యవహారంపై పర్యవేక్షణ, జవాబుదారీ తనం లేక రామగిరి మండ లం బేగంపేట పోస్టాఫీసులో బ్రాంచ్ పోస్టుమాస్టర్ హేమ చేతివాటం ప్రదర్శించింది, ఈ పోస్టాఫీసు పరిధిలో దాదాపు సుమారు 400 మంది ఖాతాదారుల నుంచి సుమారు కోటి రూపాయ లు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కాజేసినట్లు సమాచారం. డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్ నగదును నకిలీ పాసుపుస్తకాలతో పక్కదారి పట్టించింది..బేగంపేట బ్రాంచ్ పోస్టో మాస్టర్‌గా విధులు నిర్వహి స్తున్న హేమ ఖాతాలు తెరిచేందుకు వచ్చిన నిరక్షరాస్యులను గుర్తించి, వారికి నకిలీ పాస్ పుస్తకాలు అంటగట్టింది, వారి ఖాతాల్లో జమచేసిన నగదును తన సొంత అవసరాలకు వినియోగిం చుకున్నారని, ఖాతాదా రులు ఆరోపించారు. ఇటీవల బదిలీపై వచ్చిన సబ్ పోస్ట్ మాస్టర్ శివ కూమార్ పలు ఖాతాలపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా ఆమె చేసిన మోసం బయట పడింది. దీంతో కొంతమంది ఖాతాదారులను పిలిపించి వారి పాసుపుస్తకాలు పరిశీలించగా అవి నకిలీవిగా తేలింది. ఈ విషయాన్ని ఉన్నతాధి కారులకు తెలపడంతో తపాలాశాఖ ఉన్నతాధి కారులు విచారణ జరుపుతున్నారు. కాగా తాను చేసిన తప్పును క్షమించాలని.. ఒక నెల సమయమిస్తే నెలలోపు అందరి డబ్బులు తిరిగి చెల్లిస్తానని ఖాతాదారు లను మోసం చేసిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ హేమ తెలిపింది.

## కొత్తగా 13 జిల్లా పట్టణాభివృద్ధి సంస్థలు..!!

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ఇప్పటికే ఉన్న యూడీఏల పరిధి పెంపు

హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** రాష్ట్రంలో కొత్తగా 13 పట్టణాభివృద్ధి సంస్థలు (అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లకు తోడు వనపర్తి, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, మహబూబాబాద్, కొత్తగూడెం, కామారెడ్డి, కాగజ్‌నగర్, జోగులాంబ గద్వాల, ఆదిలాబాద్ జిల్లాల పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రోడ్ నెట్‌వర్క్, తాగునీరు, ఉపాధి అవకాశాలు, శాటిలైట్ టౌన్‌షిప్‌ల అభివృద్ధి తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ యూడీఏల పరిధిలోకి తీసుకువచ్చారు. వీటితోపాటు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, నిజామాబాద్, స్తంభాద్రి (ఖమ్మం), మహబూబ్‌నగర్, వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిని పెంచారు. ఈ మేరకు ఆయా యూడీఏల పరిధిలోనికి వచ్చే మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ ఉత్తర్వుల్లో నోటిపై చేశారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి

### మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి

### అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

### మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం




భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్య లోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడిస్తున్నాయి. ఏడు శాతం వృద్ధితో ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా 90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంత! పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింప జేసింది. ఏడు శాతం వృద్ధి చెందు తున్న ఆర్థిక వ్యవస్థ చలనశీలంగా కాకుండా స్తబ్ధుగా ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడి దారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్స రం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. మొన్నటిరోజు డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్యలోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. సెప్టెంబర్లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. నలభై నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (-) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్లో జీఎస్టీ ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్లో కార్ల విక్ర యాలు పందొమ్మిది శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా పది నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకో వాలంటే దిగువన ఉన్న యాభై శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్లకు పన్ను మినహా యింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. అలా చేయాలంటే ప్రజా ఒత్తిడి పెంచాలి.

# కాంగ్రెస్‌కు 'హరియాణా' దరువు!



మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడటంతో ఆ రాష్ట్రాల్లో పార్టీలన్నీ అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఒంటరిగా పోటీ చేసి నెగ్గేంత విశ్వాసం ఏ పార్టీకీ లేకపోవటంతో కూటములుగా కదులుతున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలో సీట్ల సర్దుబాటు రెండురోజుల క్రితమే కుదరగా, విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లో బుధవారం సర్దుబాటు ప్రక్రియ పూర్తయింది. అయినా అరడజను సీట్లకు సంబంధించి ఇంకా పంచాయతీ తెగలేదు. జార?ండ్‌లో సైతం బీజేపీ, జేఎంఎం శిబిరాల్లో సర్దుబాట్లు ఒక కొలిక్కివచ్చాయి. కేంద్రంలో అధికారం ఉంది గనుక బీజేపీకి పెద్దగా దిగులేమీ లేదు. సొంత పార్టీలో అధిష్టానం మాట చలామణి అవుతుంది. కూటమి పక్షాలు సైతం కాస్త అటూ ఇటూగా బీజేపీకి తలాడిస్తాయి. ఎటొచ్చీ సమస్యంతా కాంగ్రెస్‌కే. కొత్తగా ఎన్నికలొచ్చి పడినప్పుడల్లా పాత ఖాతాలు ముందేసుకుని ఇంటా బయటా కూడా ఒత్తిళ్లు తెచ్చేవారు ఎక్కువే. మొన్నటి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కబోర్లా పడ్డాక, దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ... సొంత పార్టీలో సరే సరి... కూటముల్లో కూడా కాంగ్రెస్ అధి నేతల మాటకు విలువుండటం లేదు. అందుకు తాజా సర్దుబాట్లు, ఆ సందర్భంగా వచ్చిన విమర్శలు తార్కాణం. హరియాణాలోని 90 స్థానాల్లో బీజేపీ 48 గెల్చుకోగా అంతర్గత పోరుతో సతమతమైన కాంగ్రెస్ 37తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అది మొదలు కశ్మీర్‌లోని నేషనల్ కాన్ఫరెన్స్ మొదలు కొని యూపీ, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లోని మిత్రుల వరకూ అన్నిచోట్లా ఆ పార్టీ పనితీరుపై, దురహంకారంపై విమర్శలు వచ్చిపడ్డాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు మిత్రుల ముందుపెట్టగానే వారు అంతెత్తున విరుచుకు పడటంతో కాంగ్రెస్ అధినాయకత్వానికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది. హరియాణా ప్రభావం ఏ స్థాయిలో ఉందో మహారాష్ట్ర పంపకాలే రుజువుచేస్తాయి. అక్కడి 288 స్థానాల్లో ఎంవీఏ ప్రధాన పక్షాలు కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), ఉద్ధవ్ నేతృత్వంలోని యూబీటీ శివసేనలు సమానంగా అంటే 85 సీట్ల చొప్పున పోటీచేయటానికి బుధవారం అంగీకారం కుదిరింది. కూటమిలోని సమాజ్‌వాదీ, ఆప్, సీపీఐ, సీపీఎం, ఇతరేతర పార్టీల కోసం 18 స్థానాలు విడిచి పెట్టగా, ముంబైలో 3, విదర్భలో 12 స్థానాలు అనిశ్చితిలో ఉన్నాయి. ఈ 15 తమకే ఇవ్వాలన్నది కాంగ్రెస్ డిమాండ్. పాతకాలంలో వేరు. కాంగ్రెస్ మెజారిటీ సీట్లలో పోటీచేసేది. ఎన్సీపీ, ఇతర మిత్ర పక్షాలూ సరిపెట్టుకునేవి. గత అసెంబ్లీ ఎన్నికల సంగతే చూస్తే అప్పట్లో కాంగ్రెస్ 145 చోట్ల పోటీచేసింది. యూపీఏ కూటమిలోని ఎన్సీపీ 123, ఇతరులు 17 తీసుకున్నారు. మరో మూడు ఇతరులకిచ్చారు. అప్పుడు శివసేన బీజేపీతో చెలిమి చేసి 124 తీసుకోగా, బీజేపీ 152 చోట్ల పోటీ చేసింది. ఇలా ప్రతిచోటా హరియాణా భంగపాటు కాంగ్రెస్‌కు పెద్ద అడ్డంకిగా మారింది. అధినేతలు తమ వారికి హరియాణా సంగతి గుర్తుచేస్తుంటే... మిత్రులు సైతం కాంగ్రెస్‌కు ఆ బాణీయే వినిపించటం గమనించదగ్గది. తమకు అన్యాయం జరుగుతోందని అధిష్టానానికి మొరపెట్టుకున్న పార్టీ నేతల తరఫున పవార్, ఉద్ధవ్ ఠాక్రేలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు మాట్లాడినా పెద్దగా ఫలించక పోవటంతో కూటమి నుంచి బయటకు రావాలన్న ప్రతిపాదన కూడా వచ్చిందంటున్నారు. చివరకు పవార్ జోక్యం తర్వాతైనా ఉద్ధవ్ శివసేన ఆ 15 వదులుకోవటానికి సిద్ధపడటం లేదు. నామినేషన్ల పర్వం ముగిసేనాటికి తిరుగుబాట్లు, కప్పదాట్లు సహజంగానే ఉంటాయి. కానీ బలంగా బేరసారా లాడే స్థితి కాంగ్రెస్‌కు లేదన్నది వాస్తవం. బీజేపీలో అసమ్మతి స్వరాలు అక్కడక్కడ వినిపిస్తున్నా అవి పట్టించుకోవాల్సినంతగా లేవని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయానికొచ్చేయటం గమనించదగ్గది. మిత్రుల అసంతృప్తిని సైతం అది బేఖాతరు చేస్తోంది. అంతా సవ్యంగా సాగుతున్నప్పుడూ, అనుకోని విజయాలు సైతం చేజిక్కించు కుంటున్నప్పుడూ సహజంగానే ఎవరినీ లెక్కచేసే పరిస్థితి ఉండదు. పాలక మహాయుతిలో కుదిరిన ఒప్పందం ప్రకారం బీజేపీ 152-155 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించగా, షిండే శివసేనకు 78-80 మధ్య, అజిత్ పవార్ ఎన్సీపీకి 52-54 మధ్య ఇవ్వాలన్న అవగాహన కుదిరింది. ఇప్పటికే వంద స్థానాల్లో బీజేపీ తన అభ్యర్థుల్ని కూడా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీలో అసంతృప్తి లేకపోలేదు. అలాగే మిత్రులనుంచి కూడా సణుగుడు జాస్తిగానే ఉంది. అయినా అందరినీ దారికి తేవొచ్చన్న అభిప్రాయంతోనే బీజేపీ పెద్దలుండటం గమనించదగ్గది. ఇప్పటికే మూడో జాబితా కూడా విడుదల చేసి మొత్తం 41 స్థానాల్లో అభ్యర్థుల్ని ఖరారు చేసు కున్న జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నుంచి కాంగ్రెస్‌కు 29కి మించి వచ్చేలా లేవు. 81 స్థానా లున్న జార?ండ్ రాష్ట్రంలో ఆర్జేడీ, వామపక్షాలకు 11 స్థానాలివ్వాలని నిర్ణయించారు. 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లో కనీసం మూడైనా సాధించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్‌నుంచి సానుకూల స్పందన రాకపోవటం కూడా హరి యాణా షాక్ ఫలితమే. అక్కడ రెండు స్థానాలివ్వాలని ఎస్పీ నిర్ణయించినా అసలు పోటీకి దిగరాదని కాంగ్రెస్ అనుకోవటం ఆ పార్టీ దయనీయ స్థితికి నిదర్శనం. పూలమ్మిన చోటే కట్టెలమ్మడం అంటే ఏమిటో కాంగ్రెస్‌కు అడుగడుగునా అర్థమవుతోంది. అధికారంలో ఉన్నన్నాళ్లూ కన్నూ మిన్నూగానక వ్యవహరిస్తే ఏమవుతుందో ఇప్పటికే చాలాసార్లు రుజువైంది. తనను తాను సరిదిద్దుకోలేని నిస్సహా యత ఆ పార్టీని ఆవరించటంవల్ల మరోసారి అదే భంగపాటు ఎదురైంది. అందుకు ఎవరిని నిందించగలరు? చేసుకున్నవారికి చేసుకున్నంత!

## మాజీ మంత్రి సోదరుడికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్, :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల విక్రయం కేసులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. సెప్టెంబర్ 02న మహబూబ్ నగర్ పట్టణం క్రిస్టియన్ పల్లి శివారులోని ఆదర్శనగర్ లో 523 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిగాయని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో నలుగురి పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. ఈ కేసులో ఏ4 నిందితుడుగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ గౌడ్ హైదరాబాద్ లో ఉన్నట్టు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. ఆలోపే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన వాహనంలో సోదరుడిని తీసుకొచ్చి గ్రామీణ పోలీసులకు అప్పగించారు. అతని వాంగ్మూలం రికార్డు చేసి అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ గౌడ్ ను జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం మహబూబ్ నగర్ కోర్టుకు తరలించగా.. న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో అచ్చంపేట న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా.. విచారించిన న్యాయమూర్తి శ్రీకాంత్ గౌడ్ కు 14 రోజుల రిమాండ్ విదించగా.. మహబూబ్ నగర్ జిల్లా జైలుకు తరలించారు.ఽ

## పొంగులేటి చెప్పింది నిజమే, అదే జరిగేది - ఎర్రబెల్లి..!!



**హైదరాబాద్, :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. మంత్రి పొంగులేటి కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణలో రాజకీయ బాంబులు పేలుతాయని చెప్పుకొచ్చారు. అక్రమ కేసుల్లో బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అవుతారని సంకేతాలు ఇచ్చారు. ఇప్పటికే పొంగులేటి వ్యాఖ్యల పైన కేటీఆర్ స్పందించారు. దేని కైనా సిద్దమని స్పష్టం చేసారు. ఇదే సమయంలో పొంగులేటి వ్యాఖ్యల పైన ఎర్రబెల్లి స్పందన ఆసక్తి కరంగా మారింది. మంత్రి పొంగులేటి దీపావళికి ముందే రాష్ట్రంలో స్కామ్‌ల బాంబులు పేలబోతున్నాయని వ్యాఖ్యానించారు. వీటి పైన బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముమ్మాటికి దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలుతాయని పొంగులేటి చెప్పింది నిజమేనని అన్నారు. అయితే, అవి బీఆర్ఎస్ నేతల పైన కాదని.. కాంగ్రెస్ పార్టీలో అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలోనే బాంబులు పేలుతాయి.. వాళ్ల కుర్చీలు కదులుతాయని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ముప్పును పొంగులేటి ముందే పసిగట్టారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వాళ్లకు గుర్తింపులేదని వాళ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డెక్కుతున్నారని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మాటలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. అదే విధంగా సీఎం రేవంత్ కు పార్టీ హైకమాండ్ అప్పాయింట్ మెంట్ ఇవ్వటం లేదని వ్యాఖ్యానించారు. ఎలాంటి విచారణ ప్రభుత్వం చేసినా అభ్యంతరం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతలు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని దయాకర్ రావు విమర్శించారు.

## పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..
## సరస్వతి పవర్ భూముల్లో అధికారుల సర్వే



అమరావతి: సరస్వతి పవర్ సంస్థ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో పేర్కొంటూ నివేదిక ఇవ్వాలి' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీ పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది శనివారం దాచేపల్లి, మాచవరం మండలాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగుచూసిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉపముఖ్యమంత్రి కోరారు.

## దీపావళి తర్వాత వారికి రుణ మాఫీ.. గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క..!



**హైదరాబాద్, :** కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రుణ మాఫీ ఒకటి. అన్నదాతలకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్ట్ 15 లో రుణ మాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే మూడు దశల్లో రుణ మాఫీ చేశారు. మొదటి దఫాలో రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయగా.. రెండో దశలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారు. ఇక మూడో దశలో రూ.2 లక్షల రుణ మాఫీ చేశారు. అయితే అందరికీ రుణ మాఫీ చేయలేదు. దీనిపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. అందరికి రుణ మాఫీ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం టెక్నికల్ సమస్య, కుటుంబ నిర్ధారణ చేయాలని కాలం వెళ్లదీస్తుంది. దీంతో బీఆర్ఎస్ రుణ మాఫీ పూర్తి చేయాలని చలో ప్రజా భవన్ కు పిలుపునిచ్చింది. బీజేపీ రైతు హామీల సాధన దీక్ష చేసింది. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అంతే కాదు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వెళ్లిన చోట రుణ మాఫీపై వారిని నిలదీస్తున్నారు. కొందరికి మాఫీ చేసి మరికొందరు మాఫీ చేయకపోవడంతో అన్నదాతలు ఆగ్రహంగా ఉన్నారు. దీనికి తోడు రైతు భరోసా కూడా విడుదల చేయలేదు. దీంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రుణ మాఫీపై తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడారు. దసరా లోగా అని చెప్పారు. దీపావళి లోగా అని చెప్పారు. ఇప్పుడు డిసెంబర్ లోగా అని చెబుతున్నారు. దీంతో రైతులు అయోమయోయంలో ఉన్నారు. రుణ మాఫీపై తాజాగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. దీపావళి తర్వాత మరో 4 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేసిన ఆమె.. రెండు మూడు నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మిగతా వారికి దీపావళి పండగ తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయితే ఇదైనా పక్కానా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీపావళి తర్వాత అంటే ఎప్పుడు.. నవంబర్ లోగానా లేక డిసెంబర్ లోగానా అని నిలదీస్తున్నారు.

# ప్రేమిద్దాం.. ప్రేమిస్తూనే ఉందాం



మానవతావాదాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకున్నప్పుడు మనుషుల మధ్య స్త్రీ పురుషులు, జాతి మతం, సంస్కృతి, భాష వంటి భేదాలు మాయమైపోతాయని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, బౌద్ధ మత గురువు దలైలామా చెబుతారు. భవిష్యత్తులో మతమేదైనా ఉందా? అంటే అది మానవతావాదం ఒక్కటే, శాఖోపశాఖలుగా ఉన్న విశ్వాసాలన్నీ ఒక తాటిపైకి వచ్చి నైతిక విలువలతో కూడిన మానవతావాదం రూపుదిద్దుకుంటుందని ప్రముఖ ఫ్రెంచ్ తత్వవేత్త ఎర్నెస్ట్ రెనాన్ అంటారు. ప్రవక్తలు, తత్వవేత్తలు, మేధావులే కాదు ప్రపంచంలోని అన్ని మతాల సారాంశాన్ని పరిశీలించినప్పుడు మానవతావాదం గొప్పదిగా కనిపిస్తుంది. మతబోధనలన్నీ మానవత్వాన్ని నేర్పుతాయి. మత ధర్మాలన్నీ మనిషిని ప్రేమించమని చెబుతాయి. ప్రేమ కలిగిన మనసులో దైవత్వం కొలువై ఉంటుందని అంగీకరిస్తాయి. దైవత్వాన్ని చేరుకోవడానికి సులువైన మార్గం ప్రేమ కలిగి ఉండటమే. మానవత్వాన్ని పెంపొందించుకోవడం, ఇతరుల పట్ల సానుభూతిని కలిగి ఉండటం మానవ సమా జ పురోగమనానికి అతి ముఖ్యమైనవి. మానవ స్వభావం ప్రధానంగా సానుభూతితో, దయతో నిండి సున్నితంగా ఉంటుంది. అయితే కొన్ని సామాజిక పరిస్థితుల కారణంగా సున్నితమైన మానవ స్వభావంలోకి కోపం, ద్వేషం, ఈర్ష్య వంటి ప్రతికూల భావనలు చొరబడి మనిషిలోని నైతిక విలువలను ధ్వంసం చేస్తున్నాయి. నైతిక విలువలు పతనమైనప్పుడు సమాజ పురోగతి సాధ్యపడదు. అందుకే, వ్యక్తిగత శాంతికి, సమాజ పురోగతి కోసం నైతిక విలువలు పెంపొందించుకోవడం అవసరం. నైతిక విలువలే మనిషిని ఆనందం వైపు నడిపిస్తాయి. ఆనందం కలిగిన మనిషిలో ప్రేమ నిండి ఉంటుంది. ప్రేమించడం ద్వారానే ప్రేమను పొందగలం. ఇవ్వడం ద్వారానే తిరిగి లభిస్తుంది. ఇదే మానవతావాదానికి మార్గం.

### అన్ని వైఫల్యాలకూ కారణమిదే..

ప్రముఖ అమెరికన్ రచయిత, ప్రభావవంతమైన ఉపన్యాసకుడు డేల్ కార్నెగీ ఏమంటారంటే, 'మతం మనందరి పైన ఉంచిన అతి ముఖ్యమైన కార్యభారం మీ పొరుగు వారిని ప్రేమించండి అనేది. తన తోటి వారిలో ఆసక్తి లేని వ్యక్తి జీవితంలో అమితమైన కష్టాలను ఎదుర్కొంటాడు. అంతేకాక ఎదుటివారికి అతిపెద్ద అగాధాలను కలుగజేస్తాడు. అటువంటి వ్యక్తుల నుంచే అన్ని మానవీయ వైఫల్యాలు జనిస్తుంటాయి.' ఈ మాటలను పరిశీలించినప్పుడు ప్రేమ కలిగి ఉండడం ఎంత ముఖ్యమైన విషయమో అర్థమవుతుంది. ప్రేమ కలిగి ఉండడం సమాజానికే కాదు వ్యక్తిగత ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని బౌద్ధ మత గురువు దలైలామా ఈ విధంగా చెబుతారు. ' సానుభూతిపరులై ప్రేమించే స్వభావం గల వ్యక్తి మానసికంగా ఆరోగ్యవంతుడని అంటాను. సానుభూతి కలిగి అందర్నీ ప్రేమించే దయగల హృదయం ఉంటే మీలో స్వర్గ ద్వారాలు వాటంతట అవే తెరుచుకుంటాయి. ఆప్యాయత మనుషుల మధ్య గోడలను పడగొడుతుంది.'

### తోటివారిపై దయ చూపడమే సంతోషం!

ఆధునిక మానసిక శాస్త్రీయ పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రముఖ సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సోన్యా లైబోమర్ స్కీ కొందరు మధ్యవయస్కులను ఎంచుకొని వారి మనస్తత్వంపై కొన్ని వారాలపాటు అధ్యయనం చేశారు. ఈ అధ్యయన ఫలితం ఏమిటంటే ' ఇతరులపై దయ చూపించడం ద్వారా ఎక్కువగా ఆనందంగా, సంతోషంగా ఉన్నామన్న భావన కలుగుతుందని.' ఇతరులు సుఖసంతోషాలతో జీవించాలన్న కోరిక మనలో కూడా సుఖసంతోషాలని కలుగజేస్తుందని ప్రయోగశాలలో ఓ బౌద్ధ భిక్షువుపై చేసిన ప్రయోగం ద్వారా డాక్టర్ డేవిడ్ సన్ నిరూపించారు. ప్రఖ్యాత మనో చికిత్సకుడు డాక్టర్ హెూవర్డ్ సి. కట్లర్, బౌద్ధ మతగురువు దలైలామాతో కలిసి రచించిన "ది ఆర్ట్ ఆఫ్ హ్యాపీనెస్" అనే పుస్తకంలో ఇటువంటి శాస్త్రీయ ప్రయోగ ఫలితాలను మరింత వివరంగా తెలుసుకోవచ్చు. మత సిద్ధాంతాలు చెప్పినా, శాస్త్రీయ ఫలితాలు నిరూపించినా గ్రహించాల్సిన విషయం ఏమిటం టే ప్రేమ ద్వారాలు తెరిచి ఉంచడం అతి ముఖ్యం. ప్రేమించడం, సానుభూతి కలిగి ఉండడం అభ్యసించదగిన మంచి మార్గాలు. ఇవి బాల్యం నుంచే నేర్పించాల్సిన గొప్ప సుగుణాలు.

### ఇవ్వడం, క్షమించడం గొప్ప సుగుణాలు..

తిరిగి ఆశించకుండా ఇతరులకు ఇవ్వడం, మేలు చేయడం, సేవ చేయడం మానవత్వానికి ప్రతీక. ఇవ్వడం, క్షమించడం అనేవి అత్యుత్తమమైన సుగుణాలు. ఈ విషయాలనే అన్ని మత సాంప్రదాయాలు చెబుతున్నాయి. ఈ లోకంలో అందరికన్నా ఎక్కువ ఆనందాన్ని అనుభవిస్తున్న వారిలో కనిపిస్తున్న ముఖ్యమైన లక్షణం సానుభూతితో ఇతరులకు సాయం చేయడం, ప్రేమ కలిగి ఉండటం. సాయం చేయడం మీద దృష్టి కేంద్రీకరించినప్పుడు మనిషి మనసు ఆనందంతో నిండి ఉంటుంది. మనం జీవిస్తున్న ఈ లోకంలో మంచి సంబంధాలను కలిగి ఉండాలంటే ఇవ్వడం ద్వారానే సాధ్యమవుతుంది. ఎదుటివారికి మంచి చేయడం అనేది ఒక కర్తవ్యం కాదు, అది ఒక ఆనందం. ఎందుకంటే అది మన ఆరోగ్యాన్ని, సంతోషాన్ని పెంచుతుంది. ఇదే విషయాన్ని బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ' మీరు ఎదుటివారితో మంచిగా ఉంటే, మీపట్ల మీరు మంచిగా ఉన్నట్లే ' అని చెబుతారు. మానవత్వాన్ని పెంపొందించుకోవడంలో ఇవ్వడం, ప్రేమించడం, క్షమించడం అనే గొప్ప గుణాలను బాల్యం నుంచే నేర్పించాలి, నేర్చుకోవాలి. అభ్యాసం ద్వారా ప్రేమ గుణాన్ని మరింత మెరుగుపరచుకోవచ్చు. మత సంప్రదాయాల సారాంశాన్ని ప్రేమతో పోల్చవచ్చు. ప్రేమ కొలువైన హృదయంలో ఈర్ష్యా ద్వేషాలకు తావుండదు. ఏ దారిని ఎంచుకున్నప్పటికి మనుషులుగా మనందరి ప్రయాణం మానవత్వం అనే మంచి మార్గం ద్వారా దైవత్వాన్ని చేరుకోవడమే. దానికోసం ప్రేమించ డం, ప్రేమను పంచడం అతి ముఖ్యం.

# ఈ బెదిరింపులను ఉపేక్షిస్తే భారీ ప్రమాదమే!

గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపు కాల్స్ అదేపనిగా వస్తూ ఉండటంతో ప్రయాణికులూ, వారి బంధుమిత్రులు, విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్‌ను ఫేక్ కాల్స్‌గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం.. అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికుల భద్రతకూ, ప్రాణాలకు సంబంధించినది.

### బెదిరింపు కాల్స్‌తో కలవరం..

ఇలా మన విమాన వ్యవస్థలకు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపించడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే. ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయంలో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి. ఒకటి రెండు బెదిరింపు కాల్స్ కావు... వందలాదిగా ఫేక్ బెదిరింపు కాల్స్ రావటం అందర్నీ కలవరపాటుకు గురి చేస్తోంది.

### నిశితంగా గాలించాల్సిందే!

పౌర విమానయానరంగం ఇప్పటికే వణికిపోతుండగా, ఒక్కరోజే యాబై బెదిరింపు కాల్స్ రావడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. అంటే, బహుశా వారు శిక్షణ పొందిన తీవ్రవాదులై ఉంటారు. ఏది ఏమైనా వారి బెదిరింపులను తేలికగా తీసుకోలేం.




మన ఉపేక్ష భారీ ప్రమాదానికి దారితీయవచ్చు. ప్రాణాలకు విలువ కట్టలేము. ఈ విషయంలో నిశితంగా గాలించాల్సిందే. ఏ ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాకే విమానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. మన నిఘా విభాలు,రక్షణ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

### ఎయిరిండియాలో ప్రయాణించవద్దట!

ఇది చిన్న విషయం కాదు. పిల్లకాయ చేష్టలు కావు. బహుశా విదేశీ తీవ్రవాదుల కుట్రలు కావచ్చు. ఏది ఏమైనా మన రక్షణ సిబ్బంది క్షుణ్ణంగా ప్రయాణికులను, సిబ్బందిని, వారి లగేజీని తనిఖీ చెయ్యాలి. ఈ మధ్యనే ఖలిస్తానీ తీవ్రవాది గురుపత్ వంత్ సింగ్ పన్నూ.. మన ఎయిరిండియా విమానాలలో ఎవరూ ప్రయాణం చేయవద్దు అని హెచ్చరించారు. ఇలాంటి ఖలిస్తానీ తీవ్రవాదులకు మద్ధతు, రక్షణ కల్పిస్తున్న కెనడా ప్రభుత్వం ఈ విషయంలో సిగ్గుపడాలి. ఇలాంటి వారిని పెంచి పోషించిన ప్రభుత్వాలు వారి చేతుల్లోనే భంగపడ్డ చారిత్రిక సత్యాలను మరువ కూడదు. ఈ చర్యలు మనకు ఆర్థికంగా నష్టపరచటమే కాక ప్రయాణికులకు భయమూ...వారి కుటుంబాలకు ఆందోళనా కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం చర్యలు, ప్రయత్నాలు త్వరగా ఫలించాలని కోరుకుందాం.

# స్వదేశీ ఉద్యమమా? మేక్ ఇన్ ఇండియానా?

ఆర్థిక అభివృద్ధిలో 10 సంవత్సరాల పాలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టే కాలానికీ, ఫలాలు అందుకునే కాలానికీ మధ్యగల కాలం. పదేళ్లు అంటే చాలా ఎక్కువే. ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకులు పదేళ్లుగా వారే అధికారంలో ఉండటం గమనార్హం. కానీ అభివృద్ధి మంత్రంగా స్వదేశీ ఉద్యమంగా చేపట్టిన మేకిన్ ఇండియా పథకం దేశంలో వివిధ రంగాల అభివృద్ధి స్థాయిని పెంచలేకపోయింది. ఈ పథకం పురోగమనానికి అనేక రంగాల అల్పాభివృద్ధి అవరోధాలే కారణమని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడం ఒకవైపు మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఉన్నాయి. దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడిదారులకు ముందుగా పెట్టుబడులు పెట్టలేరు. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటిష్ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు వ్యతిరేకంగా స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమం నేడు మన ప్రధానమంత్రి చేపట్టిన మేక్ ఇన్ ఇండియా రెండూ ఒక్కటేనా? గాంధీజీ ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలనా విధానా లు, చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. అటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య మార్గమే ఇప్పటి ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇది ఆయా దేశాల జాతీయ వాదానికి సంబంధించిన వాదన. దేశ జాతీయవాదం ప్రజల కోసం ఉండాలి గాని పెట్టుబడిదారుల లాభాల కోసం కాకూడదని గాంధీజీ అభిప్రాయ పడ్డారు. మనదేశంలో 1920 శతాబ్దంలో ఏర్పడిన జాతీయవాదం దేశ స్వాతంత్రం కోసం అన్ని కులాలను మతాలను కలుపుకొని వలస పాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించింది. మాకు బ్రిటిష్ ప్రజలతో ఎటువంటి వ్యతిరేకత లేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే వారి పెట్టుబడుల వలన మా దేశంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం పేదరికం ఏర్పడుతుందని మహాత్మా గాంధీ అన్నారు.

### ఆనాడే నిజం గ్రహించిన గాంధీజీ

ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవంతో పెట్టుబడుల్లో, ఉత్పత్తిలో పెరుగుతున్నాయి గానీ ఆదాయ అసమానతలు తగ్గలేదు. 1890లో




గాంధీ లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీ చదివేటప్పుడు ఈ విషయాన్ని స్వయంగా గమనించి వివరించారు. వలస పాలకు లు మనదేశంలో వసూలు చేసిందల్లా సముద్రాల్ని దాటించి పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగేటట్టుగా చూసుకున్నారు. మనదేశంలో ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్లు చేస్తుందని గాంధీజీ అభిప్రా యం. ఈ క్రమంలోనే 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్షతో కూడిన జాతీయవాదాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో..? ప్రస్తుత పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా? పెట్టుబడిదారుల కోసమా? అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి.

### తిరోగమనంలోకి మేకిన్ ఇండియా..

2014 సెప్టెంబర్ 25న ప్రారంభించిన మేకిన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగతను పెంచాలని, అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని మన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలి రోజుల్లోనే కోరుకున్నారు. పది వసంతాలు పూర్తయినాయి. 2014 నుంచి 2023 వరకు ఎఫ్‌డీఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఆటో మొబైల్ రంగంలో పురోగతి ఫార్మాసూటికల్ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారడం ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు విద్యుత్, నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే సాగింది. దేశంలో పారిశ్రామిక రంగం తిరోగమనంలో పడింది అంటే డి ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందని చెప్పాలి. ఆనాడు గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టి దేశంలో స్వదేశీ పరమైన పారిశ్రామికీకరణ జరగాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశంలో ఉపాధిని పెంపొందించాలని కోరుకోవడం మన పాలకులు మరిచినట్టు ఉన్నారు. కానీ పెట్టుబడిదారుల కనుసన్నల్లో ఉన్న మేకిన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులపై ఆధారపడిన మేకిన్ ఇండియా పథకం తిరోగమనంలోకి పోయింది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల వాటా మన స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల లేకుండా పోయింది. దేశంలో పరిశ్రమలు నిర్వీర్యమై పారిశ్రామిక రంగం పతనమైంది.

### ప్రారంభించి 10 సంవత్సరాలైనా..

మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను నిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండ్, పెట్టుబడులలో ఆర్థిక వ్యవస్థలో తగ్గిపోయి ప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024లో ఆకలి సూచికలో 127 దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేక ప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 2022లో ప్రచురించిన వరల్డ్ ఇన్ క్వాలిటీ రిపోర్ట్ ప్రకారం మన దేశంలో సంపన్నులు ఒక శాతం దగ్గర 40 శాతం పైగా సంపద ఉన్నది. బిలినియర్ల రాజ్యంగా భారత్ మారుతున్నదని ఈ నివేదిక తెలియజేస్తున్నది. మేక్ ఇన్ ఇండియా స్వదేశీ ఉత్పత్తుల ఉద్యమంగా ప్రారంభించి 10 సంవత్సరాలైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశ ప్రజలకు నిరాశ మిగిలింది.